# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక




Visit TFAS Home Page http://www.tfas.net ❁ October 2002 - November 2002

[redacted]

PRSRT STD
US Postage PAID
[redacted]

Change Service Requested

# ABSON
# IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and

**TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES**

*On Other Days By Appointment Only* 1




1096/997

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

6, Lake Shore Drive, Parsippany, NJ 07054

# తెలుగు జ్యోతి

సంపుటి : 19 సంచిక : 5

అక్టోబర్ 2002 - నవంబర్ 2002



**Board of Trustees 2002 & 2003**

**President**
***Dr. Satyaveni Rao***
6, Lake Shore Drive,
Parsippany, 07054
(973) 887-6152
president@tfas.net

**Vice-President & Cultural Events**
***Mr.Uppala Anantha Sudhaker***
(732) 906-9460
vicepresident@tfas.net

**Secretary**
***Dr. Kalasapudi Srinivasa Rao***
76-22, 265th St.
New Hyde Park, NY 11040
(718) 347-9070
secretary@tfas.net

**Treasurer**
***Ms. Kasinadhuni Radha***
6, David Street
Dover, NJ 07801
(973) 366-2177
treasurer@tfas.net

**Membership Services**
***Mr. Pingali Subba Rao***
(973) 635-2467
membership@tfas.net

**Youth & Community Affairs**
***Dr. Kovvali Gopala Krishna***
(908) 822-2324
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
***Mr. Bhanu Chivakula***
(732) 767-1955

***Mr. Lanka Sreekant***
(908) 730-7127
info@tfas.net

**Advisor**
***Mr. Dama Venkaiah***
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1501, Pisaniello Court, South Plainfield, NJ 07080-2364
Phone: (908) 753-6589, Fax: (908) 753-6891, Email: kidambi1@aol.com



**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr. Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr.Devarakonda Srinivasa Rao, Dr.Kalasapudi Srinivasa Rao, Dr.Pemmaraju Venugopala Rao, Mr.Anantha Sudhaker Uppala


## మామాట

1970,1980 దశకాలలో అమెరికాకు వలస వచ్చిన తెలుగువారు షష్ట్యబ్దపూర్తులు చేసుకుంటున్నారు. వారి పిల్లలందరూ పెళ్ళీడుకువచ్చారు, వస్తున్నారు. అక్కడే వస్తోంది పెద్ద చిక్కు. మన ఆనవాయితీ ప్రకారం తరతరాలుగా ఎన్నో ఒడిదుడుకులకు తట్టుకున్న, ఈ నాటికీ నిలద్రొక్కుకున్న సామూహిక కుటుంబ వ్యవస్థను దృష్టిలో ఉంచుకొని ఒక తరం మరో తరానికి పెత్తనం మార్పిడి చేస్తున్నప్పుడు, అందరి జీవితాలు సాఫీగా సాగాలని ఉద్దేశించి మన పిల్లలు జీవిత భాగస్వాములను ఎంపిక చేసుకోవాలనే ఆకాంక్షతో ప్రయత్నాలు సాగిస్తాం. అయితే, యిక్కడి ప్రకారం, మేము, మనం అని కాకుండా నేను, నాది అనే వ్యవహారం కాబట్టి, మన సంతానం సంఘేతర వ్యక్తులను కోరుకోవడం సహజంగా జరుగుతున్నది. ఈ మార్పులు లోక సహజం అని అనుకొంటే, మరి ఈ నాటికీ, ఈ దేశంలో కూడా వధువు తల్లి దండ్రులే మొత్తం వివాహపు ఖర్చులు పెట్టుకోవాలనే సూత్రం ఎందుకో మరి! వరునితో సమానంగా వధువుకు కూడా విద్య, విద్యేతర విషయాలలో సమానమయినపుడు వరునికి ఆధిక్యత ఎందుకు? మనవన్నీ బూజుపట్టిన భావలనీ, క్రొత్త, క్రొత్త రుచులు కావలని వాదించే ఈ సంతానం మరి ఈ విషయంలో మాత్రం ఎందుకు ముందంజ ఎందుకు వేయడం లేదో? అలగే పెన్నీ, పెన్నీ నిలువ జేసి, పిల్లల కోసమని తల్లి దండ్రులు సంపాదించే ఆస్తులు ఎలాగా తమకే చెందుతాయని, వెఱ్రి వెఱ్రి వేషాలు వేస్తూ, ఒక గమ్యం లేక తిరిగే పిల్లలను చూస్తూనే ఉన్నాం.


మిగతా 5వ పేజీలో.....


## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1 | మా మాట | 3 |
| 2 | అధ్యక్షురాలి కలం నుండి.... | 5 |
| 3 | దీపావళి వేడుకలు - నివేదిక | 5 |
| 4 | తాఖీదు | 11 |
| 5 | మెఱ పులు - వేమూరి వేంకట రామనాథం | 12 |
| 6 | కోర్కెలతో పుట్టినవాణ్ణి - మానవుణ్ణి - పద్మశ్రీ డా. యస్.వి.రామారావు | 15 |
| 7 | తగిన బహుమతి - ప్రశాంత్ | 17 |
| 8 | ఉత్తరాయణం - గుఱ జాడ సత్యకుమారి | 11 |
| 9 | రాజాలక్ష్మి పురస్కార ప్రధానోత్సవం - 2002 | 22 |
| 10 | సారస్వత సమూహం - ఒక నివేదిక | 23 |
| 11 | బిరాన రావే... - తురగా యస్. చలం | 23 |
| 12 | Herbal treatment for snake bite & dog bite : A case study - Dr. S.Vedavathy | 25 |
| 13 | ఈ కథకి ముగింపు ఉంది - కేతవరపు | 27 |
| 14 | Matrimonials | 31 |
| 15 | ఒయ్యారం - సాయిలక్ష్మి | 33 |
| 16 | ఊహాలోకం - సుప్రభ | 37 |
| 17 | It's White Winter - Bulusu Lakshman | 37 |


ముఖచిత్రం : సంక్రాంతి సంబరం

చిత్రకారుడు: విజయ్ జవ్వాజి, NJ

గత సంచిక ముఖచిత్ర కారుడు శ్రీ విజయ్ జవ్వాజి, పొరపాటున పేరు కిరణ్ జవ్వాజిగా ప్రచురించడమైనది. ఇందుకు మా క్షమాపణలు


**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Manage-ment of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

# S. V. Tech Inc.

SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES
143-02 45 Avenue, Flushing, NY 11355-3536
Tel: (718) 886 4077 Fax: (718) 886-7007
E-mail: svt2001@aol.com

- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:
  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.
- We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**
- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.

## అధ్యక్షురాలి కలం నుండి.......

తెలుగు జ్యోతి పాఠకులకు నమస్కారములు.

నవంబరు 10 వ తేదీన దీపావళి కార్యక్రమం మీ అందరి సహకారంతో ఘనంగా జరిగింది. చాలామంది కార్యక్రమం చిన్నదయినా ఆనందించామని చెప్పారు. ముఖ్యంగా నాటిక చాలాబాగుందని చాలామంది మెచ్చుకున్నారు. మనమధ్య యింతటి టాలెంట్ ఉండడం గర్వనీయం. ఇక్కడ పుట్టి పెరిగిన నవీన్, అర్జున్ సితార్ కార్యక్రమం ఎంతో బాగుంది. సంక్రాంతి కార్యక్రమం జనవరి 19 వ తేదీన బ్రిడ్జ్‌వాటర్ దేవాలయ ప్రాంగణంలో జరుగబోతున్నది. ఇది పిల్లలకని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం. మీ పిల్లలను, 5 నుండి 15 సంవత్సరముల వారిని, ఇందులో పాల్గొనమని ప్రోత్సహించండి. ఇధి అంతా పిల్లలకని ఏర్పాటు చేస్తున్న కార్యక్రమం ఇది ఒక్కటే. మా వెబ్‌సైట్‌లో ఈ కార్యక్రమ వివరాలు తెలుసుకొనండి. ఇక్కడినుండి అందరికీ తెలియాలని ఇంగ్లీషులో వ్రాస్తాను.

Now, coming to the reality of life. It has become extremely difficult to acquire schools for our get-togethers, mainly because of our food. The authorities complain that leftovers and also the fac that we take food into the auditoriums in spite of constant reminders not to do so. And also, we lack control of our children. These are not my words but the complaints of school officials and board of education who are responsible for providing us with these facilities.

At the risk of becoming unpopular president of TFAS, I like to make the following comments/suggestions.

- We could totally avoid serving lunches and dinners and have only snacks from vendors.

- Respect the pleas of volunteers and not to take food into the auditoriums.

- Keep an eye on the children and see that they do not run around.

During Deepavali program, questions were asked as how we are spending the $10 entrance donation. The breakdown is as follows: $5.50 per person for food, $2,000 to rent the school auditorium including custodial fee and renting audio system for $400.00. We usually order food for 350 people which comes to about $1,850.00. The total expenses are about $4,000 for a program. Therefore if 400 persons pay about $10.00 each, the program breaks even. Most of the times the losses are supplemented by donations.

మీరందరూ క్షుణ్ణంగా ఆలోచించి, మీ సూచనలను, సలహాలను తెలియజేయండి. మన సమితి కలకాలం వర్ధిల్లాలంటే మీ సహాయసహకారాలు ఎంతో ముఖ్యం. ఇది మనందరి కళాసమితి అని, మనమందరం పరస్పరం సహకారాన్నిందించాలనే సత్యాన్ని మరువకండి. మీరందరూ ఈమైల్ ద్వారా కాని, తెలుగు జ్యోతికి ఉత్తరాలద్వారా కాని మీ అభిప్రాయాలను తెలియజేయగలరని ఆశిస్తూ.....

## తెలుగు కళాసమితి దీపావళి వేడుకలు - నివేదిక

తెలుగు కళాసమితి 2002 దీపావళి వేడుకలు, నవంబర్ 10వ తేదీనాడు Matawan Regional High School లో జరిగాయి. ఈ దీపావళి వేడుకలు క్రొత్త కార్యవర్గం నిర్వహణలో క్రొత్త తరహాలో జరిగాయి. కార్యక్రమం తరువాత భోజనం ఏర్పాటు చేయడంతో విచ్చేసిన వారందరూ చివరివరకూ ప్రోగ్రాం చూసి ఆనందించారు. అన్నమయ్య కీర్తన, సుప్రభాత అపురూప నృత్యంతో ప్రారంభమయి, అప్పాజోస్యుల గారి దర్శకత్వంలో అందరినీ ఆనందింప జేసిన నాటకంతో ముగిసాయి దీపావళి వేడుకలు. ఈ కార్యక్రమంలో క్రొత్త కళాకారులెందరికో అవకాశం కల్పించబడింది. అమెరికాలో పుట్టిపెరిగిన తెలుగువారలచే జరిపిన సంగీత కచేరీ శ్రోతలను సంతోషపరిచింది. భోజన సమయంలో వినోదానికి, ప్రకటనలకు, అభిప్రాయాలకు అవకాశం కల్పిచడం మరో వైవిధ్యం. అధ్యక్షురాలిగా తెలుగు కళాసమితికి ఎనలేని సేవలందించిన శ్రీమతి జననీకృష్ణ కొచ్చెర్లకోట గారికి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంచే తృతీయ ఉత్తమ చిత్రంగా అవార్డులందుకోబోతున్న "అటు అమెరికా ఇటు ఇండియా" సినిమా నిర్మించిన శ్రీ చిలుముల శాంతికుమార్ గారికి ఈ సందర్భంగా సన్మానం జరిగింది. తె.క.స. సలహాదారులు శ్రీ దామా వెంకయ్యగారు, "అసెంబ్లీమెన్" శ్రీ చివకుల ఉపేంద్రగారు వీరిని సన్మానించారు.

సుమారు 400 మంది ప్రేక్షకులు ఈ వేడుకలకు విచ్చేసారు. స్కూలు దొరకడంలో జాప్యం జరగడంతో, ఈ కార్యక్రమం విషయం చాలా ఆలస్యంగా తెలియపరచ బడింది. అనుకొన్న దానికన్న తక్కువ మంది రావడానికి ఇదొక కారణం.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రేక్షకులకు, విజయవంతంగా జరగాడానికి సహకరించిన కళాకారులకు, వాలంటీర్లకు మా కృతజ్ఞతలు.

---

**మామాట ...** 3వ పేజీ తరువాయి

మామగారికి పెద్ద జబ్బు చేస్తే, ఒక కోడలడిగిందట! ఇలాంటి జబ్బులు రావచ్చునని ముందు జాగ్రత్తతో డబ్బులు నిలువ చేసుకోరా? అని. ఆవిడకేం తెలుసు, మామగారు ఎలాంటి పరిస్థితులలో ఈ దేశానికి వచ్చారో, పుట్టిన దేశంలో వున్న కుటుంబవ్యక్తుల సంరక్షణ, కొడుకు తనలాగా కష్టపడకుండా వుండాలని, తమ సౌకర్యాలను ఎన్నో మానుకొని, పెన్నీ పెన్నీ కూడబెట్టి, అమెరికాలో సీటు రాకపోతే పైదేశాలకు పంపి, డాక్టరు చదువులు చెప్పించడం లాంటివి ఎన్ని కష్టాలతో కూడుకున్న పనులో అని. ఇక్కడి వాళ్ళయితే పదహారేళ్ళు వచ్చినప్పడి నుండి సంతానాన్ని తమ వ్యవహారాలను తామే చూసుకోమంటారు. ఒకవేళ ద్రవ్య సహాయమందించినా, అది అప్పుగా తీర్చమంటారు. ఇదీ ఒకందుకు మంచిద్దే, వారికి బాధ్యతలు తెలిసి వస్తాయి కదా. యిక్కడి పెద్దలు తమ తరం అవగానే తమ ఆస్తిపాస్తులను పిల్లలకనే కాకుండా, ఏ విద్యాలయాలకో, తమకు నచ్చిన స్వచ్ఛంద సంస్థలకో, తమకు సహాయపడిన వారికో చెందేటట్లు వీలునామా వ్రాస్తారు. ఇంతకో చెప్పొచ్చేదేమిటంటే,

"స్వంత లాభం కొంతమానుక పరులకోసం పాటుపడవోయ్" అనికాకుండా "స్వంతలాభం ముందు చూస్కొని, పరులకోసం కొంచెం విదల్చవోయ్" అని అనాలేమో.

మరి మీరేమంటారు?

ఇట్లు మీ నేస్తం .... కి.ర.

# SRINIVAS S. VASIREDDI, M.D., F.A.C.P.

***Diplomate American Board of Internal Medicine & Gastroenterology***

668 N. Beers Street, Holmdel, New Jersey, 07733
Tel: (732) 888-4800 Fax: (732) 888-4779

We are pleased to expand our practice to a new state of art location in the Edison area effective January, 2003 at

Bridgepointe II, Suite 205, Metuchen, New Jersey

***We offer Non-Invasive Video-Capsule (PIII) Endoscopy, Simple Non-Invasive Breath Tests for Ulcers, Lactose Intolerance and Bacterial Infection of the Intestines at both the locations.***

Hospital Affiliations:

**John F Kennedy Medical Center, Bayshore Hospital, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Robert Wood Johnson University Hospital.**

## BRENTWOOD MORTGAGE COMPANY

ROOSEVELT PLAZA,
2 W NORTHFIELD ROAD, SUITE 204B
LIVINGSTON, NJ 07039
PH: (973) 597 0909 FAX: (973) 597 0880
Email:brentwoodmtg@att.net
CONTACT: RANJIT BAROT

TAKE ADVANTAGE OF THE
LOWEST RATES IN THE LAST 25 YEARS

NO POINTS-COMPETITIVE RATES FROM NATION'S TOP LENDERS

- 1-4 FAMILY, 2ND & INVESTMENT HOMES, CO-OPS, CONDOS
- REFINANCE WITH or WITHOUT CASH OUT (extra cash in your hands)
- CONSOLIDATE DEBT AT FIXED LOW RATES
- NO INCOME / NO ASSET PLANS
- JUMBO & SUPER JUMBO LOANS
- WE HAVE LIBOR PROGRAM

NJ Dept of Banking Licensed Mortgage Broker
MEMBER OF LIVINGSTON AREA CHAMBER OF COMMERCE

# Telugu Fine Arts Society

## తెలుగు కళా సమితి

*Announces*

# Sankranthi Celebrations

(An exclusive Children's Program)

**On Sunday January 19th 2003, 2 PM to 6 PM**
**At Bridgewater Temple, Bridgewater, NJ**

Entry Donation: $10 (*Participants and Children under 12 Yrs Free*)

As always we want to encourage the children of all talents.
Enroll for participation in the following categories,
(Only Telugu & Sanskrit languages allowed)

- **Vocal (either classical, folk or light music)**
- **Dances (preferably group dances)**
- **Mono-action Competition**
- **Fancy dress Competition**
- **Instrumental Music**
- **Rangoli Competition (for children and adults)**

Please call/email the following trustees to enroll your children as soon as possible. We cannot take more than 100 participants. Last year 80 children have participated. The deadline for enrollment is **20th December 2002**. We may close enrollment once we have 100 participants. So please hurry and call us.

- Dr. Satyaveni Rao, (973) 887- 6152, Satyaveni@aol.com
- Chivukula Bhanu, (732) 767-1955, bhanuc@hotmail.com
- Uppala Anantha Sudhaker, (732) 906-9460, uppala@telugusudha.com

*Preference will be given to the children of either annual or life members of TFAS. Light snacks will be provided during the function.*

**Visit TFAS Home Page@ http://www.tfas.net**

**PLEASE MARK YOUR CALENDER FOR TRIMURTHY DAY ON MARCH 15th 2003**

*Bringing you taste of Hyderabad...*

# Deccani

## Authentic Hyderabadi Cuisine

*Food From the Fabled Land of*
*Hyderabad (Deccan), India*

Biryanis * Kebaabs
Kheema * Naan aur Rotiyan
Baghara Baingan * Mirchi-ka-Salan
Double-ka-Meetha * Khubani-ka-Meetha
And much more..............

Saath Samunder Paar,
Hyderabadi Khana!
Parivaar Ke saath,Zaroor Aana!

***Celebrate your Birthday with us and take $10 Off***

691 Route1South & Wooding Avenue, Edison NJ 08817
Tel 732 819 9110, 732 819 0404, e:dndfoods@yahoo.com
(Former Madras Gardens/Mothi Mahal location)

**Introducing Lunch Buffet for only $8.95**
**Monday, Wednesday, Thursday and Friday from 12 Noon onwards**
**Includes Rice with: Two Vegetable Curries, Daal or Sambar, Tandoori Chicken/Chicken/Lamb Curry, Papad, Salad and Dessert with Naans served fresh at the table.**

*Bringing you Home Food......*

# Dakshin Café

A South Indian Tiffin Home

**Separate Exclusive Vegetarian Kitchen**
**Personalized, attentive 'Service with a Smile'**
**Conveniently located, with ample parking**
**Wide selection of Tiffins and full Meals**
Traditional South Indian 'Tumbler Coffee' is our special attraction
**OPEN ALL SEVEN DAYS**

691 Route1South & Wooding Avenue, Edison NJ 08817
Tel 732 819 9110, 732 819 0404, e: dndfoods@yahoo.com
*(Former Madras Gardens location)*

**The Telugu Fine Arts Society, Inc.**
**And**
**The Hindu Temple and Cultural Society of USA, Inc.**
**In co-operation with**
**The Telugu Cultural Centre**
**cordially invite you to celebrate**

# Sangeetha Murthythraya Dinothsavam



## Sangeetha Gnanamu Bhakthivina Sanmargamu Galade Manasa

## On Saturday March 15, 2003

at Sri Venkateswara Temple and Community Centre
780 Old Farm Road, Bridgewater, NJ 08807

**8:30 am** **Pooja**
**9:00 am** **Group Singing of Trinity Compositions**

**Vathapi Ganapathim Bhaje**

**Jagadaanandakaaraka**

**Sadhinchene**

**Endaro Mahaanubhaavulu**

**Kamaakshi (Swarajathi)**

**FOLLOWED BY SINGING IN GROUPS**

***ANY TEACHER INTERESTED IN PARTICIPATING ALONG WITH THEIR STUDENTS IN SINGING IN GROUPS, MAY PLEASE CONTACT EITHER SATYAVENI RAO OR PRABHA RAGHUNATH BEFORE DECEMBER 20, 2002.***

**THREE SOLO MINI CONCERTS FORM PART OF THE PROGRAM**

**5.30 PM** **End**

**For further information, please call:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Bharati Bhavaraju | (973) 334-4586 | T.V.Krishna | (973) 927-1662 | Jyothi Rao | (718) 886-4647 |
| Ramakrishna Chalikonda | (732) 993-0378 | Krishna Pamidimukkala | (201) 262-1658 | Satyaveni Rao | (973) 615-2887 |
| Manu Das | (732) 463-8832 | Sankar Rao Polepalle | (732) 264-7422 | | |
| Radha Kasinadhuni | (973) 366-2177 | Prabha Raghunath | (908) 753-6589 | | |

**For directions call the temple at (908) 725-4477**

**Visit temple web site @ www.venkateswara.org or TFAS web site @ www.tfas.net**


A passion is forever
SONA
JEWELLERS
22 kt Gold Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com
DIAMOND GIA GRADUATE
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fantasy

# తాఖీదు

మన అధ్యక్షురాలి లేఖలో స్కూళ్ళ ప్రాంగణం తీసుకొనడంలోని ఇబ్బందులను తెలియజేశారు. ఆవిడ పంపిన లేఖ తరువాత, మన ప్రాంతంలోని ఇంకో తెలుగు సంఘం వారికి వారి స్కూలు అధికారులనుండి వచ్చిన తాఖీదును ఇక్కడ ప్రచురిస్తున్నాం. అంటే మనవాళ్ళు ఎక్కడ ఉన్నా సరే, పద్ధతులు మార్చుకునేవారు కాదన్నమాట! మన ఇళ్ళల్లో మనం జాగ్రత్తగా ఉంటాము కదా! అలాగే ఇతర ప్రాంతములను శుభ్రంగా ఉంచవచ్చుకదా!. మనం కష్టపడి అమెరికన్లను అనుకరించాలని, కట్టు, బొట్టు, భాష, సంస్కృతి, నడవడిక, వివాహపద్ధతులను మార్చుకుంటున్నాం. వారిలో ఉన్న కొన్ని మంచి అలవాట్లను, ఉదాహరణకు, పిలిచిన సమయమునకు రావడం, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకొనడం, ఇతరుల స్వాతంత్ర్యమును గౌరవించడం, పబ్లిక్ స్థలాలలో పిల్లలను అదుపులో పెట్టడం మొదలైనవాటిని అనుకరించవచ్చు కదా! డయపర్స్ కోసమని ఒక సంచీ తెచ్చుకుని వాటిలో అశుభ్రమైనవాటిని పెట్టి కార్లలో పెట్టుకొని తమ యింటి గార్బేజి లో వేయవచ్చును కదా! స్కూళ్ళ రెస్టరూమ్స్‌లో శనివారం పడేస్తే, మళ్ళీ సోమవారం వరకు అందులోనే ఉండిపోతుంది కదా! 30 సంవత్సరాలక్రితం నేను స్టీవెన్స్ ఇండియన్ విద్యార్థి సంఘంలో పనిచేస్తున్నప్పుడు స్కూల్ ఆడిటోరియమ్‌లో సినిమా చూపించిన తరువాత రెస్టరూములకెళ్ళి డయపర్స్‌ను ఏరడం జ్ఞాపకం వస్తున్నది. రెస్టరూమ్స్‌లోనేకాక, ఆడిటోరియమ్ కుర్చీల ప్రక్కన ఉండేవాటిని కూడా తీసుకరావలసి వచ్చేది. అంతకన్న విచిత్రమేమిటంటే ఇక్కడ పుట్టి పెరిగిన మన పిల్లలు కూడ మనలాగే ప్రవర్తించడం!!! అనుకరించడం !!!! మీ అభిప్రాయాలు తెలుపుతారుగా!!!! ..... కి.ర. సంపాదకులు

I regret to inform you that we have received numerous complaints from the Principal, teaching staff, cafeteria staff and custodial staff of the << SCHOOL NAME >> School concerning the Telugu Association of << TELUGU ASSOCIATION NAME >> 's use of our facility on << DATE >>. The more serious of these complaints are as follows:

- Attempted usage of school computers by those present
- Permanent markers being used on school materials.
- Outside vendors being permitted to sell items while the program was in process. (We were not aware that there would be outside vendors.)
- Automobiles parked in the fire lane in front of the building and failure to move those vehicles when requested by the school staff in attendance.
- Soiled diapers left in the sinks and on the floors of both men and ladies lavatories.
- Failure to clean up and remove food items in the cafeteria kitchen. (Food brought into the building by your group was left sitting out from Saturday until the cafeteria staff found it Monday morning.)
- Failure to leave the building by the 11.30 PM building closing time resulting in additional custodial hours charges to your group.

<<SCHOOL DISTRICT>> takes a great deal of pride in accommodating as many community groups as possible in the use of our facilities. Had we been aware that your group was soliciting outside vendors and charging them for spaces at the event, your group would have been assessed differently by the school district for use of the facility, as that is a consideration of our rate structure. The actions, inaction and behaviors listed above are not acceptable to us. The impact this event had has on our facilities and our educational programs is not something that we are not willing to accommodate again in the future.

Thank you for your understanding of our concerns and our unwillingness to schedule this event in the future.

Respectfully yours,<br>
Signed,<br>
<<NAME>>, Manager of Support Services

**(Published with the permission of the concerned individual of the association)**

# మెఱుపులు: అమెరికాలో తెలుగు సాహిత్యము

వేమూరి వేంకట రామనాథం, **Pisacatawy, NJ**

ఇప్పటికే విరివిగా ఉంది, దానిని గుఱించి సమ్యగంగా చర్చించే అదను వచ్చింది అన్న ఊహ సమంజసమైనదే. దీని ఆచరణ సంభవానికి మనమందఱం సాయం చేయటం మన విధి. అయితే ఈ ప్రయత్నంలో ఇమిడియున్న కొన్ని ప్రాథమికాంశాలు విశ్లేషించవలసి ఉంది - అంత భూరి పరిశ్రమ అన్నివిధాల ఫలించవలెనంటే. ఎందుకంటే, ఏ శ్రమకయినా త్వర కన్న మౌలిక శిష్టత ముఖ్యం. ఈ రెంటి కలయిక వాంఛనీయం.

తొలిదొల్తగా ఈ సాహిత్యకారులను గుఱించి ముచ్చటిద్దాం. వీరు రెండు తరగతులకు చెందుతారు. ఏ. వారు అమెరికాకు వచ్చేముందు రచనానుభవం కలవారు. బి. అమెరికాకు వచ్చిన పిమ్మట, లేక యిక్కడనే పుట్టి పెరిగి వ్రాయటం మొదలుపెట్టినవారు.

'ఏ' వర్గం వారి రచనలలో మనం పసిగట్టగల అంశాలేమంటే: కేవలం సాహిత్యపరంగా, లేక ఇండియాలోని అనుభవాలను పురస్కరించుకొని వ్రాసేవి కొన్ని ఉంటాయి. బహుశః అక్కడ మనం మన సంస్కృతి అని అనుకొన్న జీవనక్రమము, ఇతిహాస సారాంశము వీటిలో ఉంటాయి. అయితే వారు అమెరికన్ అనుభవాలను పురస్కరించుకొని కూడ వ్రాయవచ్చును, చాలామంది వ్రాస్తారు. కాని వాటిలో ఒక విశిష్టమైన భావతంత్రి ఉంటుంది. మన సంస్కృతి అని మనం మురిసిపోయే సందర్భాలు చాపక్రింద నీరులా ప్రభావం చూపుతూనే ఉంటాయి. రచయిత వయస్సులో పెద్దవాడయితే యీ తాటస్థ్యం మఱింత స్ఫుటంగా ఉంటుంది. అది మంచిదా కాదా, అన్న చర్చ ఈ వ్యాసానికి అనవసరం. సమ్యగత కలిగిన విహంగాలోకనం మన ఆశయం అయినప్పుడు, ఈ పాయ ఇక్కడి రచనావాహినిలో ఉన్నదని, అది యెంత విరివియైనదో, ప్రస్ఫుటమైనదో, నిష్పాక్షికంగా నిరూపించాలి.

ఈ వర్గానికి చెందినవారి రచనలు కొన్ని - పద్యాలు, గేయాలు, వ్యాసాలు - అమెరికన్ భూమిక మీద కూడ అల్లినవి ఉంటాయి. నా 'మెఱుపులు' రెండు సంపుటాలలో ఎన్నో వ్యాసాలు ఈ తెగకు చెందుతాయి. ఇది అలా ఉంచి, యీ తరగతివారి రచనలలో ఆయాచితంగా చోటు చేసికొనే ఒక విశిష్టత ఉంటుంది: అదేమనగా, 'మనది' అనుకునే సంస్కృతికి, తమ వయసు కలిగించిన పరిణతికి, అనుగుణంగా 'మనవారు' అమెరికాలో పెరుగుతున్న విధానాలకు గల సామీప్యము, అనుకూల్యము, అనుకూల్యరాహిత్యము వంటి అంశాలు ప్రచ్ఛన్నంగానైనా తలయెత్తుతాయి. కాలగమనంలో వివిధతరాల దృక్పథాలు, అవసరాలు ఒకే మూసలో ఉండకపోయినా, వాటికి మన పెద్దల సంస్కృతికి అవసర - అవస్థలకు ఉన్న, ఉండవలసిన, లేని, ఉండరాని అనేక అంశాలు ఏదోవిధంగా వారి రచనలలో మొలకలెత్తుతాయి. డాక్టరు పి.ఎస్. రావుగారి వ్యాసరచనలు మనలో చాలామందికి పరిచితములే, అవి యీ వర్ణన క్రిందకు వస్తాయి.

ఇలాంటి రచనలలో మనం పసిగట్టవలసిన రెండు గుణాలున్నాయి. ఒకటి వాటిలోని సాహిత్యగుణం. ఇది ప్రస్తుతం వదుదాం. రెండవది 'మనం' అమెరికాలో ఏవిధంగా 'ఒక' సమాజం అవుతామో ఆ విశిష్ట అంశానికి దోహదమిస్తూ ఉంటాయి ఈ వర్గంవారి రచనలు. ఒకతరంవారు తరువాతి తరం వారిలో 'తమ' సంస్కృతిని ఎలా అభిన్నంగా నిలబెట్టగలరో ఆ దృక్పథం వీటిలో ఉండగలదు; కనీసం ఉండాలి.

'బి' ఈ సందర్భంలో ఈ రెండవవర్గం వారి విషయం ప్రస్తావించుదాం. ఇక్కడకు వచ్చిన పిమ్మట రచనసాగించేవారిలో 'ఇంటివాసన' స్పష్టంగా ఉంటుంది. వారి యితివృత్తాలు బహుశః అమెరికన్ ప్రభావం కలవిగా ఉండవచ్చునుగానీ, ఇదివఱలో తాము రచన చేయకపోయినా తమ అనగా 'మన' సంస్కృతి వారిలో జీర్ణించియే ఉంటుంది కాబట్టి, వారి రచనలు కూడ పైపాయలోకి వస్తాయి చాలవఱకు. భేదాలు ఉండక తప్పవులెండి.

ఇక ఇక్కడ పుట్టిపెరిగిన వారి సంగతి: వీరిలో ఎందఱకు తెలుగు వచ్చునో అనుమానమే. మాట్లాడటం, చదవటం, వ్రాయటం: ఈ మూడుదశలలో వారి సంఖ్యను విభజించవచ్చును. వీరు - అక్కడక్కడ స్వల్పంగా తప్ప - తెలుగులో వ్రాయలేరు. కాలక్రమాన వీరి సంఖ్య పెరుగుతుంది. క్రొత్తగా వలస వచ్చేవారు తప్ప, ఒకనాటికి వీరే యిక్కడి తెలుగు సమాజంలో ప్రధానభాగం అవుతారు. (అమెరికన్ ప్రభుత్వపు వలసవిధానాల పుణ్యమా అని).

ఈ అంశం రెండువిధాల గమనీయం. 1. క్రమంగా ఇక్కడ వ్రాయబడే తెలుగు రచనలకు చదువరితనం ఇక్కడ క్షీణిస్తుంది - యీనాడు కాదు, కొన్న యేళ్ళ పిదప. 2. నిరంతరం వస్తూ ఉండే వలసవారిలో రచయితలు కొందఱు ఉంటారు. కాని ఈనాటి తెలుగు రచనా బాహుళ్యం అమెరికాలో ఎంతకాలం ఉంటుందో అన్న సందేహం భావి సంభావన ఉన్న ప్రతి తెలుగువ్యక్తి గమనించదగిని విషయం.

అమెరికాలో తెలుగుసాహిత్యం పైని సమ్యగసింహావలోకం లేక విహంగాలోకనం చేసేప్పుడు ఈ క్రింది అంశాలపై కొంతగానైనా దృష్టి బఱపితే ప్రయోజనముంటుంది.

రచయిత వయస్సు, కుటుంబ చిత్రము (స్థూలంగా).

రచయిత రచనానుభవం - వలసకు ముందు,పిదప

రచయిత అమెరికాలో ఉండే - ఉండదలచిన కాల పరిమితి.

అమెరికా రచయితయొక్క నివాసస్థలము, వృత్తి.

ఇది జనాభా సంఖ్యా వివరణలోగా ఉంటుందని భయపడనక్కరలేదు. సూక్ష్మంగా వలసిన ఒకటి రెండు మాటలు, వాక్యాలు చాలు, వైయుక్తిక రహస్యాలను అతిక్రమించకుండా. వీటివలన మనం చేసే ఆలోకనం మఱింత ఫలవంతమవుతుంది. ఇది యిలా ఉన్నది అని చెప్పటంతో పాటు, దీని వైయుక్తిక భూమిక యిది అని కూడ కొంతవఱకు చెప్పవచ్చు.

ఇక మఱొక అంశానికి పోదాం. 'ఇది యిక్కడి సాహిత్యము' అని టెలిఫోను డైరెక్టరీలా పరిశీలన తయారుచేయడం ఒకవంతు, అందులో సాహిత్యగుణం ఎంత ఉన్నది అని పరిశీలన చేయటం. మఱొకటి: ఈ రెండవ దృష్టి లోపిస్తే, మన సమ్యగ పరిశీలనకు విలువ తగ్గుతుంది. మన మాతృభూమిలో మిత్రులు కొందఱు 'పాపం, అమెరికాలో ఉన్నా, వ్రాస్తున్నారు' అన్న పొగడ్తకన్న, 'ఇది సాహిత్యపు విలువ గలది' అన్న ప్రశంస

పొందాలి యిక్కడి రచనలు. ఇది అసంభవంకాదు, నిజానికి ఇక్కడి తెలుగువారి రచనలు కొన్న మాతృదేశంలోని రచయితల అల్లికలకు ఏమాత్రం తీసిపోవు. నేను నొక్కి చెప్పదలచినదేమంటే మన సమగ్రపరిశీలనలో 'సాహిత్యదృష్టి' తగినంతగా ఉండాలి. అప్పుడు మన పరిశీలనకు విలువ, మన రచనలకు సరియైన గుర్తింపు వస్తాయి.

ఉదాహరణకు ఇక్కడ మనకున్న సమస్యలు ప్రత్యేకములయినవి, శ్రీ చిట్టెన్‌రాజుగారు కొన్ని వివరించారు. ఏప్రిల్ 2002 తానాపత్రికలో. మనం ఇంకా కొన్ని కలపవచ్చు. ముఖ్యంగా పెద్దతనం వచ్చినవారి స్థితిగతులు, ఇండియాలో ఉండిన ఉమ్మడి కుటుంబ వ్యవస్థపోవటంవల్ల కలిగే లాభనష్టాలు - ఇలాంటివి మఱికొన్ని ఉన్నాయి. వీటిని ప్రస్తావిస్తూ రచనలు వస్తాయి, సహజంగా రావాలి, అవసరం. అయితే వాటికి వర్ణనాత్మకమైన విలువ ఉంటుంది, వాటిలో సాహిత్యగుణం ఎంతవఱకు పొందుపఱచబడింది అన్నప్రశ్నను మనం మఱచిపోరాదు. ఈ ప్రశ్న మన మాతృదేశంలో వెలువడే 'ఉద్యమ' రచనలుకు కూడ వర్తిస్తుంది. అయితే సముద్రమంత రచనా బాహుళ్యంలో వాటికున్న నిష్పత్తి కన్న ఇక్కడి రచనలలో - పద్యాలు ఎలాగో లేవు కాబట్టి - వాటి నిష్పత్తి ఎంత ఎక్కువో అంత ప్రత్యేకంగా మనం ఈ ప్రశ్నను ఎదుట ఉంచుకోవాలి. పైకి ఏమని అన్నా, అక్కడి సాహితీవేత్తలు 'పాపం, తమ సమస్యలు తెలియజేస్తున్నారు' అని అనకుండా 'తమ స్థానిక స్పృహగల రచనలో ఎంతో సాహితీ సౌభాగ్యం' ఉన్నది అన్న ప్రశంస మనకు దక్కాలి. రాశికన్న వాసి సాహిత్యానికి ప్రధానమన్న చిరపరిచితమైన నుడి మన సమగ్ర ఆలోకనంలో లోపించరాదు.

ఈ ఆలోకనంలో ప్రచురించబడిన రచనలను పరిశీలించటంతో పాటు, అమెరికాలో తెలుగువారు క్రమంగా చాల ప్రదేశాలలో చేస్తున సాహిత్య గోష్ఠులను గుఱించి ఒక ప్రత్యేకదృష్టి కలిపించాలి. ఒకవిధంగా వీటి అంతర్యం, నిక్కంగా సంభాషణవలన కలిగే మెఱుగులను తీర్చిదిద్దకొనటం, ఇక్కడికి అనేక మంచి చిన్నచిన్న సాహిత్యసభలలో గోచరమవుతూనే ఉన్నది. దేశమంతటా కొదిగానో గొప్పగానో యివి ఫలవంతంగా నిర్వహింపబడుతున్నాయి. ఒక ఉదాహరణ: న్యూజెర్సీలోని సారస్వతసమూహం. అప్పుడప్పుఇు జరిగే ఈ సమావేశాలోలో రచయితలు చదవటం, విన్నవారు అహోహో అనటమేకాక - కన్న - తమ స్పందన ఎఱిగించటం, తర్వాత రచయితులు - కొందఱైనా - మార్పులు చేసికొనటం,నాకు ప్రత్యక్షంగా తెలిసిన ఒక అనుభవం. పేర్లు చెప్పటం బాగుండదుగాని, కనీసం నలుగురైనా క్రిందటి నాలుగేండ్లలో పద్యం, గేయరచనలో ఓనమాల నుండి చ వర్గం, త వర్గం దాకానైనా వచ్చారు. ఇలాంటి పరస్పర సారస్వత స్పందనం అమెరికాలో జరుగుతున్నదన్న విషయం- సంఖ్యాపూర్వకంగా - మన పరిశీలనలో చోటుచేసుకోవాలి.

ఒక ప్రక్కమాట: ఇలాంటి పారస్పర్యం మన మాతృభూమిలో కన్న అమెరకాలో ఎక్కువగా ఉన్నదనుకుంటాను. కొంతవఱకు సాంఘిక వ్యవస్థలలో బేధం వలన, అనుకుంటాను. అంతేకాక, సాహిత్యంలో వర్గాలు ఏర్పడేటంతగా పరిస్థితులిక్కడ ముదరలేదు, అని నా అభిప్రాయం.

ఇంతేకాక మన సదస్సులు, పత్రికలు, పోటీలు మొదలయిన అనేక వ్యఆసంగాలు తెలుగు సాహిత్యాన్ని అమెరికాలో ఎలా బలపఱుస్తున్నాయో, అదికూడ తెలియజేయాలి. విస్పష్టమైన ఉదాహరణలు: టెక్సస్ సదస్సులు, 'తెలుగు జ్యోతి' పత్రిక - శ్రీ కిడాంబి రఘునాథ్ 16 సంవత్సరాలుగా నడుపుతున్నది, 'మిథున' వంటి సెయింట్ లూయిస్ సువనీర్లు.

సమాపన వాక్యం: 'అమెరికాలో తెలుగు సాహిత్యం' గుఱించి సమగ్రావలోకనం శ్లాఘమైన ప్రయత్నమే. దాని సాఫల్యం పైన వివరించిన అనేక మూలవిషయాలను పాటించటంలో ఉంటుంది. 'దూరాన ఉన్నా పాపం చాలా వ్రాస్తున్నారు' అన్న కీర్తిని మించి మన ప్రయత్నం సాధించాలి.

ఈ వ్యాసం వ్రాసిన వారం రోజులకు 'వార్త' పత్రికలో మే 5, 2002 నాడు వంగూరి ఫౌండేషన్‌వారు ప్రచురించిన 'అమెరికాలో తెలుగు కథ' అన్న పుస్తకంమీద విమర్శ చూశాను. 'పెదవి విరిచే అవకాశమున్నదని, ఔత్సాహిక పరిధిలో ఉంటూ వెనకపడి ఉన్నాయని, బొత్తిగా ఓనమాలు కూడా దాటని కథలు కొన్ని ఉన్నాయని ' భాస్కరం విమర్శించారు. నేను నా వ్యాసంలో నొక్కిచెప్పిన సాహిత్యగుణం అన్న అంశం గుర్తుంచుకొనండి.

మఱొకమాట. అమెరికాలోని తెలుగు సాహిత్యంలో ప్రధానభాగం 'కథ' అనుకుంటాను. సాహిత్యస్థాయిలో దానిని గుఱించిన పై విమర్శ మనసులో పెట్టుకుంటే, మిగత సాహిత్యవిభాగాలను గుఱించిన 'మిగతవారి' విమర్శ ఎలా ఉంటుందో జాగ్రత్తగా ఆలోచించటం మంచిది. సమీక్షించదలచిన రచనా సర్వస్వం యొక్క విరివి, వైవిధ్యం నాకు తెలియదు. అందువలన ఈ విషయంలో ఈ చిన్న జాగ్రత్తవాక్యం మించి వ్రాయలేను. ఇక్కడి సాహిత్య రచనలు ఎంత సంపూర్ణంగా సేకరించగలిగితే, అంత నిక్కువంగా 'ఇది' అమెరికాలోని తెలుగుసాహిత్యం అని చెప్పగల అవకాశం ఉంటుంది.

మఱొకమాట. తలపెట్టిన సంకలనం అమెరికాలోని తెలుగు సాహిత్యమా లేక డయాస్పోరా విభాగమా, ఇదికూడ జాగ్రత్తగా ఆలోచించి రంగంలోకి దిగాలి.

oOo




"I'm leaving corporate life in order to spend more time with my money."



**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

*Dedicated & Experienced Associates*

**DR. RAVI CHENNAPRAGADA, MD**
**&**
**DR. GAURANG PATEL, MD**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# కోర్కెలతో పుట్టిన వాణ్ణి - మానవుణ్ణి



లోతు లేని భావపు భాషల్లో
భాష శూన్యపు భావాల్లో,
ఆలోచనా రహిత
కళారంగ సందోహంతో
సంధాన పడలేక,
జీవితానికి దూరంగా నిలబడి,
బ్రతుకుతున్న జేదాలలో, విభేదాన్ని

జీవితానికో ప్రత్యేకత,
బ్రతుక్కో అర్థం కావాలని,
విధి వ్రాసిన గీతనే మార్పించి
మరల గీయించాలని,
నా చేతులతో కట్టుకున్న, ఓ నావను
సిద్ధం చేసి కొన్నాను.
అనంత యానానికి
ప్రయాణం కట్టి,
ఏకాకిగా సాగిపోతున్నాను.

పారిపోతున్నానా!
పట్టు విడిచిన గాలి పటంలా
కొట్టుకు పోతున్నానా!!
జీవిత సంగ్రామంలో ఓడిపోయి
సన్యసించిన అభాగ్యుడనా!!!
నా మనోవాంఛ సిద్ధికే,
సూర్య భగవానుని సన్నిధికి
చేరుకొనేందుకే, ఈ ప్రయాణం

జీవితాన్నే కొవ్వొత్తిగా చేసికొని,
జగత్తునంతా
వినూత్న రంగుల వెలుగులతో నింపిన
Post Impressionist పరీషియన్ Gavgin
దూర దూరంగా
మనుష్యులకు దూరంగా వెళ్ళి,
తానాశించిన మార్పులు
దేశంలో తేవాలని,
రచనలు చేసిన అమెరికన్ Henry Thorough -
కాకులు దూరని కారడవుల్లో
చలి చీమలు కట్టిన పుట్టల్లో,
చెట్టుక్రింద కూర్చొని
సత్యాలను సూత్రాలుగా,
అందించిన యోగి వేమన -

బ్రతికి ఉండగానే భగవంతుని చేరాలని,
గిరగిరా బొంగరంలా తిరుగుతూ
"SUFI" సాహిత్యంలో
అరబ్ దేశాలన్నిటిని,
అంతేకాదు, ప్రపంచాన్నే, ముంచెత్తిన,
మహాకవి జలాలుద్దీన్ రూమీ -
సత్యాన్వేషణకు
ధర్మ సందేహ నివృత్తికి,
దైవ చింతనకు -
నాగరికతా ప్రపంచానికి దూరంగా
వీరందరు వెళ్ళిందెందుకు?
ఏకాకిగా ఆలోచనలు చేస్తూ
జీవిత పరమార్థాన్ని పంచి పెట్టడానికే.
అందుకే,
వారి మార్గాన్వేషణే,
నాకున్నూ గమ్యం.

ఆగ మేఘాలలో ఎగరాలని
కట్టుకున్న నావ గమ్యాన్ని చేరుస్తుందని,
ఎరుగని స్వామిని కలిసి,
నా పరిచయం నేనే
చేసుకోవాలని -
వెన్నెల చెమికీల
దారాలతో కుట్టాను,
ఓ ఇంద్రధనస్సుల
తెఱచాపనో దాన్ని.
Aurora Borealis జ్వాలల
నైరూప్య చిత్రకళా శోభిత
వర్ణనాతీత నావ,
కోటి రత్నాల వెలుగుల
జలపాతాల ప్రవాహం.

Kaleidoscope వన్నెల చిలుకల
రంగుల సముదాయం - నా భావన.
పర్వత శ్రేణుల వలయాకృతులే.
నా చిత్ర నిబిడీకృత
ఆకార ప్రతిబింబాలు.
నే విదలించిన కుంచె
రంగుల జల్లులే,
వసంతరాణి వస్త్రాభరణాలు.
చిఱుతుంపరుల ఉషఃకాంతిలో

వేయి నెమళ్ళ నృత్య విన్యాసాలు.
నా చిత్రకళా ప్రదర్శనలకు
హారతులిస్తూ అందించే ఆహ్వానాలు.

స్వామి! రాక్షస బొగ్గు కణకణల కొలిమిలో కాలి
సమ్మెట దెబ్బలతో సాగిన,
నా ఇనుప నరాల తీగలలో ప్రవహించే
రక్త భరిత మంటల,
ఉపరి ధ్వనుల మృదంగపు
ధ్వని సంగీతాన్ని,
వినిపింపచేసే చిత్రకారుణ్ణి.
నిండుకున్న ఊహలతో
నిరంతర సాధనతో,
నిండా తీరని ఆకలితో
కళ కోసమే జీవించాలని,
బ్రతుకునే అర్పితం చేసికొన్నవాణ్ణి.
ధనాశలేని
స్వచ్ఛంద చిత్రకళా పిపాసకుడనై,
గాలిలో మేడలు కట్టి,
చిత్తశుద్ధితో,
తుది ఊపిరి బలంతో
నిలబడ్డవాణ్ణి.

భగవంతుని రూప మేదో
ఎఱుగని వాణ్ణి.
చూడగల శక్తి అసలే లేనివాణ్ణి.
ఊహించుకున్నాను
నీ
అంతర్గత,
రాగ రంజిత రూపాన్ని,
Abstract పరిభాషలో
నా అంతః చక్షువులతో తిలకిస్తూ,
భాష్యం చెప్పాను.
అలంకరణలతో
వర్ణనలు చేశాను.
జీవితాన్ని రంగరించి
వేసిన చిత్రాల్ని
స్వామి!
నీకే స్వయంగా చూపాలని
నీ సన్నిధికి తెచ్చాను.

ఇంతకు మించి ఉన్నతంగా చిత్రాలను
వేయలేను - గీయలేను.
నా చేతులతో కట్టిన ఓ నావను
నీకు కానుకగా అందించాలని వచ్చాను.
నాదో కోరిక - మన్నించవా స్వామి!
ఎంత మంది నుండి మెప్పులు పొందినా
నా కీర్తి నలు దిశలు ప్రాకినా!
తృప్తి లేదు.
నీ "తాకీదు" నే చేసిన కృషికి,
నీ అంగీకారం నా చిత్ర రచనా కౌశాల్యానికి,
వరంగా ప్రసాదించు.

స్వామి!
కోటి కిరణాల వస్త్ర ధారణలో
తళ తళ మెరిసే,
అర్ధనిమీలిత నేత్రాలతో
వింటున్న,
అరుణ కిరణాల భానుడంటాడు -
"నా ముందెవరు నిలువలేరు.
మానవ మాత్రులు చూడగల్గేది -
నీవు చూస్తున్నది
నా నీడ మాత్రమే.
ఏ భిన్న వర్ణమైనా
నా ధవళ కాంతులలో
లీనమైన కిరణమే.
ఖగోళ కాంతుల అమరత్వం
నీ చిత్రమయ జగత్తును ఆవహించినప్పుడు
నీ చిత్రాలకు అసలైన రాణింపు - గుర్తింపు.
నా సాయం సంధ్యపు రాగాలను
నీ కండ్లనిండా నింపుకొని
చిత్ర రచనలు సాగించు"?

ఆదిత్య దేవా! అదేమి!!
నీ సుందర విగ్రహ వెలుగులో చూస్తున్నప్పుడు,
నా చిత్రాలన్నీ
తేలి పోతున్నాయి - పాలిపోతున్నాయి.
జీవితం రంగరించి వేసిన చిత్రాలన్నీ
ఎవరికోసరం ?
మొన్న జన్మించి, నిన్న గతించే
మానవ మాత్రులకేనా పరిమితం?
ఇహలోక
శృంగార సౌధాల తోరణాలేనా,
నా చిత్రాలు?
మసక మసక చీకటిలో
మినుకు మినుకు వెలుగులో,
సుదూర గ్రామాల గుడిసెల్లో
వెలుగుతూ - గాలికి రెపరెపలాడుతున్న,
కాంతిహీన దీపల్లా - నా చిత్రాలు
స్వామి!
నీ వెలుగులో తేలిపోతున్నాయి.
నేననుకున్నది -
అందరన్నది,
"నీ చిత్రాల రంగుల మిళితం
విశేషం - వినూత్నం - విశ్వజనీనం"
ఎండమావులే నిజమనుకొని
భ్రమించిన మానవుణ్ణి.
నీ దర్శనభాగ్యంతో
కను విప్పయింది.

నిర్ణేతవై
అనంత యాత్రకో
మార్గం. చూపే
"దిక్సూచి"గా ఉండి
నా జీవితాన్ని
నీ వైపుకే మరలించు దేవా!
నీ కరుణలేని జీవితం శూన్యం -
నీ వరమందని చిత్తం నిర్జీవం.
పుట్టిన దానికి కారణమేమిటి?
చేస్తున్న దానికి అర్థం ఏమిటి?
అందరూ బ్రతికున్నంతవరకు జీవిస్తారు.
అలావద్దు.
చనిపోయిన తర్వాత గూడ
జీవించాలని నా కోరిక - స్వామి.

నాదేమి వింత కోరిక కాదు.
ఎంత మందికో
నే కోరిన వరాన్నే ఇచ్చావు గదా!
త్యాగయ్య, క్షేత్రయ్యలు వ్రాసిన కృతులు
ఆత్మతో పలికించిన రాగాలు
అందర్నీ భక్తిమార్గాన నడిపించేందుకు -
సర్వాంతర్యామిని కీర్తించేందుకు.
ఇంటింటా పూజలు చేసికోమని
భగవత్ దర్శనం ప్రతిదినం అవసరమని,
మన మెఱిగిన దేవుళ్ళకు
తన ఊహలతో రూపకల్పన చేసి,
మన మనసులపై
చెఱగని ముద్రలు వేసేందుకే,
జన్మించింది - రాజా రవివర్మ.
ఏనాడో వీరందరు కాలం చేసినా,
నీ ఆశీస్సులతోనే గదా
మా అందరిలో జీవిస్తూనే ఉన్నారు, వీరు - ఇంకా.
అలానే నన్నూ కటాక్షించు - నా కోర్కె తీర్చు.
నే వేసిన చిత్రాలు నక్షత్రాలై
దారి పొడవునా బారులు తీయాలని.
ఆ వెలుగు ఆధారంగా - జీవ కోటి
నీ సాన్నిధ్యం చేరాలని.

అందరూ చూచే
నీ
బహిర్గత రూపమే గాక,
నీవు నిరాకారుడవని
నిర్గుణుడవని,
చిత్ర రచనలతో చూపించేందుకేనా
నన్ను పుట్టించింది.
నన్నెందుకు
నైరూప్య కళలోకి మరలించావో,
నీకు మాత్రమే తెలుసు.
ఆదిత్య దేవా!
నీ వరద హస్తంతో
నా చేతిని పట్టుకొని
ధవళ జలపాతాల
ప్రవాహాలలో,
కుంచెలు ముంచి
చిత్రాలు వేయించు. స్వామి!

"నన్నే తలుస్తూ
చిత్రాలు వేస్తే,
నీ కోరికలకు
న్యాయం జరుగుతుంది"

అన్న స్వామి మాటలు
వినబడగనే,
ఎక్కడునుండి
వచ్చిన సత్తువిది నాలో?
నా కండ్లలో పుట్టిన మెఱుపులకు
కారణమేమిటి?
పొంగి పొర్లుకొస్తున్న
ఆనందానికి అవధులు లేవేమి!
పునర్జన్మ కలిగిందేమో!!
"నీ కిరణాన్నొక్కదాన్ని నా కిచ్చావా!

కరుణామయా!!"
అది నాలోనికి దూసుకు పోయింది
ఆత్మలో స్థిరపడ్డది.
ధవళ కిరణ సమూహాలలో
నిబిడీకృతమై ఉన్నాయి గదా,
సహస్ర వర్ణమయ రంగరింపులు,
మమ్మల్ని దిగ్భ్రాంతిచేసే పలు వన్నెలు.
నీ తలపుల నుండి వచ్చినవే
నే చేసిన చిత్రాలన్నీ.
నీవు లేని చిత్రాలు నాలో లేవు గదా, స్వామి!
చిత్రించిన నన్ను మర్చిపోయి
నిన్నే ధ్యానించి తీరాలి.
నేను నామ మాత్రుడనే గదా!
నీ అమృత హస్తంతో దీవించిన చిత్రాలు,
చూచిన వారిని
మోక్షమార్గం వైపుకు మరలిస్తాయి.
నా ద్వారా

అలా జరుగనివ్వు. ప్రభూ....
నన్ను కారణ భూతునిగా చెయ్యి.
నాలో ప్రవహించేది
నీ భగవదనుగ్రహమే.
అంత మాత్రాన,
నే దేవుని
ప్రతి రూపాన్ని కాను - భక్తుడను.
చెప్పినట్లుగ చేసే విధేయుడను.
నీరు ప్రవహించినంత మాత్రాన,
నీటి పంపు
నీటిని సృష్టించినదనలేము.
నీరు పారేందుకు మార్గమే
నీటి పంపు చేసేది గదా!

సముద్ర గర్భంలోనే ఉన్నాయి
అమృత భాండాలు, కామ ధేనువులు.

నీలోనే లీనమై ఉన్నాయి -
ఉషస్సులు, సాయం సంధ్యలు.
అంతర్బహి ప్రకాశాయ స్వామి!
చిత్రాలలో నీ వెలుగు చోటు చేసికొన్నది.
అందుకే ఈ
ఈ బాష్పాంజలులు - కృతజ్ఞతాభివందనలు.

నిత్య సేవలు చేస్తూ,
నీ నీడనే
అంటిపెట్టుకొని ఉండాలని -
నీ ఆస్థానంలో
ఓ చిత్రకారునిగా ఉండిపోవాలనే,
మరో జీవితాశయాన్ని
తీర్చవా భాస్కరా!

**- పద్మశ్రీ డా॥ ఎస్.వి. రామారావు**



## తగిన బహుమతి

పూర్వ కాలంలో టిబెట్‌లో ఒక రాజు వుండేవాడు. తిండి విషయంలో అతనికి ఒక చిత్రమైన అలవాటుండేది. పంచభక్ష్య పరమాన్నాలు పెట్టినా అందులో చేపల కూర లేకపోతే పస్తయినా వుండేవాడు కానీ తినేవాడు కాదు.

ఇలా వుండగా ఒక సంవత్సరం తీవ్ర అనావృష్టి పరిస్థితి ఏర్పడింది. దేశంలోని నదులు, వాగులు, చెరువులు ఎండి పోయాయి. అటువంటప్పుడు చేపలు ఎక్కడ దొరుకుతాయి. అందువల్ల చేపల కరవు ఏర్పడింది. రాజుగారు చేపల కూర లేకపోతే అన్నం ముట్టరు గదా! దానితో రాజుగారు పస్తులుండక తప్పలేదు. నీరసించి మంచం పట్టాడు. ఏమి చేయాలో తోచక మంత్రులు, సామంతులు తలలు బద్దలుకొట్టుకుంటున్నారు.

చివరకు "రాజుగారికి" చేపలు తెచ్చి ఇచ్చినవారికి కోరిన బహుమతి అని చాటింపు వేయించారు. గ్రామాలలో కూడా ప్రచారం చేయించారు.

ఈ విషయం తెలుసుకున్న ఒక రైతు తాను విదేశాల నుంచి తెప్పించుకున్న 'ఉప్పుచాప' వున్న విషయం గుర్తుకొచ్చి అది రాజుగారికి బహూకరించి మెప్పు పొందాలనుకున్నాడు. ఆ 'ఉప్పుచేప'ను తీసుకుని కోటకు వెళ్ళాడు. దేవుడు వర మిచ్చినా పూజారి వరమివ్వాలి గదా!

రాజ భవనం గేటు వద్ద వున్నగుమస్తా లోనికి పోబోతున్న ఆ రైతును ఆపి,

"ఏయ్ పల్లెటూరి బైతా! ఎక్కడికి కళ్ళు మూసుకుపోతున్నావ్?" అని గద్దించాడు.

"నే...నా...రాజుగార్ని చూడాలి"

"ఎందుకు?"

"అబ్బే. మరేం లేదు. ఆయనకు బహూకరించడానికి చేపను తెచ్చాను" అన్నాడు రైతు నసుగుతూ.

"చేపా! అయితే ఇలా ఇచ్చి వెళ్ళు. లోపలికి పంపిస్తాను" అన్నాడు గుమస్తా, చేప ఇస్తే బహుమతి వస్తుందన్న విషయం మనసులో పెట్టుకుని.

"అలా కాదు, నేనే అందజేయా లనుకొంటున్నాను"

"అయితే, ఆ చేపను అమ్ముతావా? కోరినంత ధనం ఇస్తాను" అన్నాడు గుమస్తా బతిమాలుతున్నట్టుగా.

ప్రయత్నం విఫలం కావడంతో గుమస్తా కాళ్ళ బేరానికి వచ్చాడు. రాజు గారిచ్చే బహుమతిలో సగం ఇస్తే, పోనిస్తానంటూ బేరం పెట్టాడు.

అందుకు రైతు అంగీకరించాడు. గుమస్తాకు బుద్ధి చెప్పాలని లోపల అనుకుని గుమస్తా చేయమన్నట్టు ప్రమాణం చేసి మరీ నమ్మకం కలిగించాడు రైతు.

రైతు గేటు దాటి రెండడుగులు లోనికి వేసి వెను దిరిగి "నీ పేరు తెలియదు. బహుమతి పంచుకోవడం తరువాత కష్టమవుతుంది. అందుకని నీ పేరు చెప్పు" అని అడిగాడు.

ఎగిరి గంతేసిన గుమస్తా "నా పేరు "ఏకాక్షి" ఇక్కడ ఎవరినడిగినా చెబుతారు" అన్నాడు. రైతు భవనంలోకి వెళ్ళాడు.

చేపను తెచ్చిన విషయం నౌకర్లు రాజుగారి చెవిని పడవేయగానే రాజుగారికి ఎక్కడలేని సత్తువ వచ్చింది. ముఖం కళకళలాడింది. ఏమి బహూమానం కావాలో కోరుకొమ్మని కబురు చేశాడు రాజుగారు.

"కొరడా దెబ్బలు కావాలి" అని రైతు సమాధానం చెప్పి పంపాడు.

ఈ మాటలు వినగానే రాజుగారికి నవ్వాగలేదు. "ఏమిటి? కొరడా దెబ్బలా? పిచ్చివాడా ఏమిటి?" అని పగలబడి నవ్వి, ఆ రైతును తన దగ్గరకు తీసుకురమ్మని నౌకర్లను పంపించాడు.

రాజుగారి దగ్గర కూడా రైతు అదే విధంగా కోరాడు. తప్పని సరై రాజు అంగీకరించి, కొరడాతో తేలికగా కొట్టమని నౌకర్లతో చెప్పాడు.

నౌకర్లు రైతును నేలపై పరుండ బెట్టి కొరడాలతో నెమ్మదిగా కొట్టసాగారు. అయిదు వందల దెబ్బలు పూర్తికాగానే, ఇంక నా వంతు చాలు" అంటూ హఠాత్తుగా లేచి నిలబడ్డాడు రైతు.

అందరికీ ఆశ్చర్యం వేసింది. విచిత్రమైన వ్యక్తిలా వున్నాడే అనుకున్నారు. "అయితే మిగిలినవి ఎవరి వంతు?" అని ప్రశ్నించారు నౌకర్లు.

అప్పుడు రైతు జరిగిన సంగతంతా చెప్పి, మిగిలిన బహుమతి గుమస్తా "ఏకాక్షి"కి ఇవ్వమని కోరాడు.

రాజుకు ఈ విషయం తెలిసి మండి పడ్డాడు. 'ఏకాక్షి'ని పట్టుకురమ్మని నౌకర్లను పంపించాడు.

తనకు లభించబోయే బహుమతిని గురించి గుమస్తా కలలు గంటూ వుండగా నౌకర్లు అక్కడకు వచ్చి "రాజుగారు రమ్మంటున్నారు" అని చెప్పారు. ఆ కబురు వినగానే గుమస్తా ఎగిరి గంతేసి నడిచాడు.

"బహుమతిలో సగం ఇమ్మన్నావంటగా" అడిగాడు రాజు.

"అవును" అన్నాడు ఆశతో.

"ఇతని వంతు అయిదు వందల కొరడా దెబ్బలు, గట్టిగా కొట్టండి" అదే ఇతనికి తగిన బహుమతి అన్నాడు రాజు.

('టిబెటన్' జానపద కథ)

— ప్రశాంత్

## All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

---

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

---

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

# ఉత్తరాయణం

రచన: **గుఱజాడ సత్యకుమారి**

చాలాకాలం చలి భరించాక ఈ రోజే కాస్త నులివెచ్చని ఎండలోని ఆత్మీయతను అనుభవిస్తూ బయట వరండాలో కూర్చున్నాను. ఎదురుగా విశాలమైన లాను చుట్టూ ఏవో పచ్చని రంగు పూవుల మొక్కలు. కాని అంత అందమైన పువ్వులకు పరమేశ్వరుడు వాసన ఎందుకు పెట్టలేదు. అందుకే అమెరికా దేవుడు అనిపించి నవ్వొచ్చింది. "వాసనలేని పూలు... తరువాత మాట వాడకుండా వుంటే మంచిది. మనకు తెలియని ప్రజలని వారి యొక్క మంచి చెడ్డలు మనం నిర్ణయించకుండా వుంటే మంచిది. ఏవో ఆలోచనలు పోస్ట్‌మాన్ చూడగానే బుధవర్గం అంటే ఇతని లాటివాడే అని పించింది. వుత్తరాలేవో Mail Box లో పెట్టివెళ్ళాడు. "వుత్తరాలు" అనగానే ఏదో ఆనందం మనస్సులోంచి వుబికి వస్తుంది. ఇండియా నుండి వుత్తరాలు లేక రెండు నెలలయింది. మా చెల్లెలు పెండ్లి హడావుడిలో వుండి వుంటుంది. తమ్ముడు కూతురు పురుడు బారసాల వియ్యాలవారి మర్యాదలలో తీరిక లేకుండా వుంటాడు. మాతోటి కోడలుకు వోపిక వుండి వుండదు. అసలే పెద్దతనం అందులో ఈ యేడు ఎండలు మరీ ఎక్కువగా వున్నాయి కూడాను. అసలు ఇండియాలో పోస్టల్ స్ట్రైక్ ఏమైనా మొదలయిందేమో. అక్కడ స్ట్రైక్‌లు మామూలే. అన్నట్లు 1995లో అనుకుంటాను. పోస్టల్ స్ట్రైక్ జరిగింది. అప్పుడు నేను అక్కడే వున్నాను. ఆనాటి సంగతులు జ్ఞాపకం వచ్చాయి.

"ఒరేయి రామం లే! లే! ఎంత పొద్దెక్కిందో చూడు! ఇవ్వాళ ఆఫీసుకు వెళ్లవా? ఇంకా పడుకున్నావేం అంటూ దుప్పటి లాగేసాను.

"ఈరోజు ఆఫీసు లేదమ్మా నన్ను పడుకోనీ. అంటూ మళ్లీ కప్పుకున్నాడు మా పెద్దబ్బాయి శ్రీరామ్.

"అదేమిట్రా ఇవ్వాళ ఆఫీసెందుకు లేదు ఆదివారం కాదుగా". "సెలవుకు ఆదివారమే కావాలేమిటి?" అన్నాడు ముసుగులోంచే శ్రీరామ్ "మరి జనవరి 26? ఆగష్టు 15? రాయిదాస్ జన్మదినమా? గాంధీ జయంతా? "ఏదీకాదు మాడిపార్టుమెంటువాళ్లు Strike చేస్తున్నారు. అందుకని నేను ఆఫీసు వెళ్లడం లేదు. ఇకనైనా నన్ను హాయిగా పడుకోనిస్తావా లేదా!.

"అదికాదొరే నాకు తెలియక అడుగుతాను మీ డిపార్టుమెంటు ప్రజలకు చాలా ఉపయోగమైనది, అత్యవసరమైనది కదా. మీరు స్ట్రైకు చేస్తే ఎలాగరా?'
'

నేనెలాగు ఇకతననునిద్ర పోనివ్వనని అనుకున్నాడు కాబోలు శ్రీరామ్ దుప్పటితీసేసి "కాస్త టీ పెట్టమ్మా నేను మొహం కడుక్కొని వస్తా" అంటూ బాత్రూంలోకి దూరాడు.

టీ చేస్తున్నానన్న మాటేకాని నా మనసు భారతదేశపు ఎల్లలు దాటి ఖండాంతరాలకు వెళ్లిపోయింది. అమ్మాయి దెగ్గరినుంచి వుత్తరం వచ్చి అప్పుడే మూడు నెలలయింది. ఈ నెలలో రాస్తుందేమో. రాస్తే అది వచ్చేదెలాగ పోస్టల్ స్ట్రైక్ అంటున్నాడే శ్రీరామ్. ఢిల్లీలో ఫ్లాట్‌లో అద్దెకున్నవాడు చెక్కు పంపుతాడు మనియార్డరు చేస్తాడు. అతనొక తిక్క మనిషి. నెలనెలా సరిగ్గా అద్దె ఇవ్వడు. పిల్లను వెళ్లి కనుక్కోమంటె నా మాట వినిపించుకోరు. టీ కప్పులో పోసి డైనింగు టేబుల్ ముందు కూర్చుని పేపరు తిరగేస్తున్న శ్రీరామ్‌కు అందించాను.

"ఒరేయి నాకు తెలీకడుగుతాను... నా మాట పూర్తి కానేలేదు."

"తెలియకేం, తెలిసే అడుగు మీ వాళ్లు స్ట్రైక్ ఎందుకు చేస్తున్నారు" అనేనా?

"అది సరే పోయిన వారం మామయ్య కోసం కొన్ని పుస్తకాలు రిజిష్టరు పోష్టులో పంపమని నాన్నకు చెప్తూనే వున్నాను. మధ్యలో ఈ ముదనష్టపు స్ట్రైక్ వచ్చిపడింది.

"దానిదేముందమ్మా కురియర్ సర్వీసులో పంపుదాములే"

"నిజమేనొరేయి బాగా గుర్తు చేశావు. లేకపోతే మామయ్య చిందులు తొక్కుతాడు.

"అవునొరే"...

"ఇంకా నీ సందేహం ఏమిటి? Strike ఎందుకనేనా?"

"అక్క వుత్తరం రాస్తుందేమోరా, ఈ Strike మూలాన రాదు కూడాను.

"ఓస్ అంతేనా అక్కకు ఫోను చేసి మాదేశంలో Postal Strike నడుస్తోంది. వుత్తరం రాయొద్దని చెప్తే అక్క మరీ సంతోషిస్తుంది.

"అమెరికా ఫోనంటే మాటల్రా" బోలెడు డబ్బు.

"మనం ఏమి చెయ్యక్ఖరలేదు. 20 లేక 30 రూ కట్టి Call Back అంటే వాళ్ళే చేస్తారు. లేదా Collect Call చేసి గంటసేపు ప్రక్క ఇంటావిడ నగ చేయించుకుంది ఈ రోజు ఏం కూర ఏం చేసావుతో మొదలుపెట్టి ప్రైమ్మినిష్టరు రాజకీయాలు Postal Strike తో ముగించవచ్చు.

"నీకంతా వేళాకోళమేరా. నాన్న పూజ అయినట్లుంది వుప్మాచేయాలి త్వరగా"

"ఆవుప్మా నాకు కూడా పెట్టు. అలా బజారుకు వెళ్లి మావాళ్లెవరైనా కలుస్తారేమో స్ట్రైకు విశేషాలు కనుక్కొనివస్తా".

"అసలు మీ వాళ్లెందుకు స్ట్రైకు చేస్తున్నారురా" అన్నాను! నాకు కూహిలంచావక, ఉప్మాకు పోపు చేస్తూ.

"దేనికేముంది. జీతాలు చాలవు. కరువు భత్యం పెంచాలి. etc. etc.,

"నాకు తెలియకడుగుతాను. మీరు చేసే ఈ పాటి పనికి జీతాలు చాలవట్రా "రోజూ కూలివాళ్లలాగా ఇంత పనికి ఇంత జీతం అని నిర్ణయించినట్లుగా చెప్తున్నావే" నేను స్నానానికి వెళ్తున్నా వుప్మా త్వరగా కానీ.

"నీదంతా చోద్యంరా" అంటూ పనిలో పడిపోయాను. అయినా మనస్సు వూరుకోదు. దానిపని అది చేస్తూనే వుంది.

1960లో ముప్పై ఏళ్ల క్రితం మావారు స్వీడన్ వెళ్లారు చదువుకోవడానికి వారు వెళ్లిన సుమారు నెల రోజులకు కాని క్షేమంగా చేరినట్లు మాకు సమాచారం తెలియలేదు. మాది ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూలపల్లె. అక్కడి నుంచి మూడు మైళ్లు ఎడ్లబండి మీద ప్రక్కవూరు వెళ్లి రైలులో హైద్రాబాదు వెళ్లి అక్కడ రైలు మారి బొంబాయి చేరి, అక్కడి నుండి విమానంలో స్వీడను వెళ్లారు. స్వీడను

చేరి కొంచెం సెటిలయ్యాక వుత్తరం రాస్తే, అధి కూడా విమానం, రైలు, బస్సులు అంచెలంచెలుగా ప్రయాణం చేసి మా వూరు చేరేసరికి మా వారి క్షేమం తెలిసే సరికి మూడు వారాలయింది. ఈ రోజులలో ఈ వేళ అమెరికా వెళ్ళే విమానం ఎక్కితే మూడవ రోజే ఫోను వస్తుంది. క్షేమంగా చేరినట్లు. అంత మార్పు, అభివృద్ధి వచ్చాయి నాగరికతలో.

ఈ రోజులలో వుత్తరం వ్రాయడమే మరచిపోయారందరూ. అన్నిటికీ ఫోనే వివాహం కుదిరాక వుత్తరం వ్రాస్తే ఎంత దెగ్గరైనా పదిరోజులకు కాని సమాచారం తెలిసేది కాదు. ఇప్పుడు ఈరోజు పెండ్లి నిశ్చయమైతే, ఆ రాత్రే ఫోను చేసి అమెరికా వారికి కూడా (ఆప్తులకు) శుభవర్తమానం తెలియజేస్తారు. మిగలేవారికి ఆవారంలోనే చెప్పేస్తారు. అది కూడా ఫోనులోనే. శుభ సమాచారం తెలియచేసినా నాలుగు అయిదు రోజులు అయితే మైల అని అదో హంగామా ఇదివరలో. ఈనాడు టెలిగ్రాం కూడా పాతబడిపోయింది.

కొన్నాళ్లక్రితం 'టెలిగ్రాం' అని పోస్టుమేన్ పిలిచేసరికి వంట చేస్తున్న అమ్మ, ఎక్కౌంటు చూసుకుంటున్న నాన్నగారు, చదువుకుంటున్న అన్నయ్య, తల దువ్వుకుంటున్న అక్కయ్య, ఆడుకునే నేను ఎక్కడి పనులు అక్కడే వదిలేసి ఇంటి ముందుకుకు చేరేవాళ్లం. ముందుగా వచ్చిన అన్నయ్య సంతకం చేసి టెలిగ్రాం తీసుకునేవాడు, ఆకవరు చింపి చదివేవరకు ఎవరికీ ఆతృత ఆగేది కాదు. "ఎక్కడి నుంచి రా" మొదటి ప్రశ్న అమ్మది, "వాడ్ని చదవనీ" నాన్న సమాధానం.

"అంతా క్షేమమేనా" అక్కయ్య హడావుడి. టెలిగ్రాం అంటే అశుభవార్త వింటామనే భయమే. "ఏవండీ! మా అమ్మ కెట్లా వుందటండీ?" వదిన అప్పుడే ముక్కు చీదేస్తూ వుంటుంది. అంతటి మనస్సులు ఎన్నోమైళ్లు ప్రయాణం చేస్తాయి 'టెలిగ్రాం' ఆ మూడు అక్షరాలలో అంతమహత్యం వుండేది. ఇప్పుడు ఏదైనా ఇంటర్వ్యూ ఫలనా తేదీ అది దెగ్గరలో అవుతే కంపెనీలవాళ్లు తప్ప టెలిగ్రాం రావడమే తగ్గిపోయింది. గ్రీటింగ్సుకూడా కార్డులే టెలిగ్రాంలు పోయాయి. మారు మూలపల్లెలకు కూడా ఫోన్లు వచ్చాక టెలిగ్రాంల గురించి హడావుడి తగ్గిందికూడాను.

ఈ మధ్య మా స్నేహితులు వకరు వక విషయం చెప్పారు. ఆయన అమెరికా వచ్చి సుమారు 10 ఏండ్లు అయ్యుంటుంది. వచ్చిన రెండు సంవత్సరాలకు వకసారి వాళ్లవూరు వెళ్లారట. అది చాలా పల్లెటూరు. చాలామందికి వ్యవసాయమే ఆధారం. అమెరికా గురించి అందఱూ చాలా వింతగా ఆలోచిస్తారు. ఇతనిని "అమెరికావారి ఆహారపు అలవాట్లు ఎట్లా వుంటాయి? అన్నం తింటారా? వ్యవసాయం చేస్తారా? వ్యవసాయం మిషన్లతో చేస్తారా? మననాగళ్లు వుండవటగా! అని వివరాలు అడిగారట. తిరిగి గత సంవత్సరం మళ్లీ ఇండియా వెళ్లారు. ఈసారి అందరూ. "నీవు కంప్యూటరు కంపెనీలో పనిచేస్తావా? మీ కుర్రాడ్ని కూడా కంప్యూటరు కోర్సులో పెట్టామనుకుంటున్నాను. ఏ కోర్సులో పెట్టమంటావు? "ఆరెకల్" లో పెట్టామా? ఇంజనీరింగు కంటే ఇదే బావుంది. కోర్సు అవగానే H.I. ఇస్తారటగదా" అని ప్రశ్నించారట. అతనికి వక్కక్షణం వూపిరాడలేదట. "అహ కంప్యూటరా ఏమి నీ మహాత్యం. ఈ మారుమూల పల్లెలో కూడా నీ లీలలు చూపిస్తున్నావా? అనుకున్నట్టు. ఈ కంప్యూటరు యుగంలో వుత్తరాలకోసం వక విభాగం వేరే పెట్టినట్లుగా వున్నారు. నాని వివరాలు పెద్దదానిని ఎక్కువగా విద్యాగంధం లేని దానిని నాకంతగా తెలియదు కాని మా అబ్బాయి మాత్రం "అమ్మా వాసు ఇండియా నుండి E.Mail పంపాడు. ఇదిగో ఎన్నో విశేషాలు. ఇంక వుత్తరం రాలేదని బెంగ పెట్టుకోకు "అంటాడు. ఆ దైపు కాయితంలో విశేషాలు వుంటాయి కాని అది మనం పోస్టులో వచ్చిన కవరు అంత ఆనందాన్ని ఇవ్వదు మరి. ఎందుకో నాకే తెలియదు. అమెరికాలోని వూళ్లనుంచే కాక ఇండియా నుంచి కూడా ఆరోజే E.Mail ద్వారా వార్తలు తెలుస్తాయి. ఫోను అవుతే. ఫోను తిప్పాలి. అది అవతలవైపు మ్రోగాలి, అవతలవాళ్ళు లేకపోతే సరే, వుంటే ఇక్కడ ఎంత పని వున్నా వదులకొని పది నిమిషాలయినా మాట్లాడాలి. చెప్పవలసిన విషయం చెప్పి పెట్టేస్తే బాగుండదు కనుక, ఇష్టం వున్నా లేకపోయినా సంభాషణ పొడిగించాలి. E.Mail అవుతే ఈ బాధలు తప్పుతాయి. విషయం సూటిగా రాయొచ్చు. అవతలివాళ్లు తమ వీలననుసరించి సమాధానం ఇస్తారు. E.Mail కు ఖర్చు కూడా తక్కువే. ఫోనులో మాట్లాడినంత సేపు (ముఖ్యంగా ఇండియాకు) గడియారం చూసుకుంటూ వుండాలి. బిల్లు ఎంత వస్తుందో అని.

అమెరికా ఉద్యోగ రీత్యా వచ్చిన యువకులు ప్రతివారం ఇండియా తమ తల్లితండ్రులకు ఫోను చేస్తూ వుంటారు. నెల తిరిగేసరికి రెండు మూడు వందల డాలర్లు ఫోను బిల్లు కట్టుంటారు. మా కజిన్ కొడుకు అన్ని వందలు బిల్లు కట్టూ ప్రతివారం ఫోను మీద గంటల కొద్దీ మాట్లాడిన దానికన్నా 50 డాలర్ల ఖర్చుతో ప్రతివారం పది పేజీల ఉత్తరం డైరీలాగా అన్నీ విశేషాలు రాయవచ్చు గదరా అన్నాను. "అబ్బా గంటసేపు కూర్చుని ఉత్తరం ఎవరు రాస్తారు బాబూ! డబ్బును మనం సంపాదిస్తాం కాని మనను డబ్బు సంపాదించదు కదా" అంటూ వేదాంతం చెప్పాడు. ఆ డబ్బు అవసరార్థులకు దానం చేయవచ్చు కదా ఫోను బిల్లు కంటే, పుణ్యం పురుషార్థం. అయినా ఈనాటి పిల్లలకు బిల్లు ఎక్కువవుతుంది. డబ్బు వృధా అన్నబాధ లేదులెండి. వాళ్ళకు కావలసింది. కాయితం మీద కలంతో రాయకుండా విషయాలు తెలుసుకోవడం. వుత్తరం రాయాలంటే ఎంత సరంజామా అల్లసాని పెద్దన్నగారు కవిత్వం వ్రాసేటంత హంగులు వుండాలి. కార్డు లేదా కవరు కాయితం పెన్ను. మా అమ్మ అంటూ వుండేది వుత్తరం వ్రాయాలంటే పెన్ను కనబడదు. కనిపించినా అది వ్రాయదు. వుత్తరం వ్రాసాక అది పోస్టు చేయాలి మరచి పోకుండా కొందఱు వుత్తరం జేబులో పెట్టుకొని పోస్టు చేయడం మరచిపోయినా నాలుగైదు రోజులు గడిపేస్తారు.

కొన్ని సంవత్సరాల క్రితం Express Delivery అని వుండేది. మామూలు వుత్తరం కంటే తొందరగా టెలిగ్రాం అంత ఖర్చు లేకుండా ఈ వుత్తరాలను బట్వాడా చేస్తారు. దానికోసం పోస్టుమేన్ Extra Trip వేయాలి లేదా వేరే Post Man వుండాలి. వాళ్లకు Over Time ఇవ్వాలి. ఈ బాధపడలేక కాబోలు ప్రభుత్వం ఆపుచేసింది ఆ పద్ధతి. టెలిగ్రాం అంటే వార్త త్వరగా తెలియడానికి అని మన భావన. వొక్కొక్కసారి ఈ టెలిగ్రాంలు వుత్తరం కంటే కూడా ఆలస్యంగా చేర్తాయి. "నేను వస్తున్నాను స్టేషనుకు వచ్చి కలుసుకోండి" అని మనం ఇచ్చిన టెలిగ్రాం మనం చేరాక చేరుతుంది. వీటికి కారణం పని చేసేవాళ్ళ చిత్తశుద్ధి రాహిత్యం.

ఈ మధ్య ప్రైవేటు సంస్థలవాళ్లు 'కొరియర్' సర్వీసు ప్రారంభించారు. వాళ్లు సాధ్యమైనంత తక్కువ సమయంలో వుత్తరాలు వస్తువులు కూడా చేరుస్తారు. ఈ కురియర్ సర్వీసుల పుణ్యమా అని పోష్టు వాళ్ళకు పని ఇంకా తగ్గిపోయింది. డబ్బు ఖర్చయినా ఫరవాలేదు కాని మనకు విషయం తొందరగా అందజేయాలనే మనస్తత్వమే ఈ కురియర్ సర్వీసులు ఇంత అభివృద్ధి చెందడానికి కారణం.

అమెరికాలో పోష్టులో మూడువంతులు ఫోను బిల్లులు వీసా కార్డుల బిల్లులు లేదా Advertisements వస్తుంటాయి. అమెరికాలోనే వకరినొకరు వుత్తరాలు అంతగా వ్రాసుకోరు కాబోలు. ఫోన్లు లేదా ఆయా సందర్భాలలో గ్రీటింగు కార్డులు. గ్రీటింగు కార్డులో సందర్భానుసారం విషయం వుంటుంది. సంతకం పెట్టి పోష్టు చేయాలి అంతే.

మా చిన్నతనంలో పోష్టు కోసం వేయికళ్లతో ఎదురుచూసేవాళ్లం. మావూరిలో పోష్టు లేని రోజులలో ప్రక్కవూరికి నాలుగు మైళ్లు నడిచి వెళ్లి ఎవరి పనివాడయినా అందరికీ వుత్తరాలు తెచ్చేవాడు. కానయితే ఎక్కువగా వుత్తరాలు ఆవూరి ధనవంతులకే వస్తుండేవి. పోష్టు ఆఫీసు వూళ్ళోకి వచ్చాక, పోష్టు మాష్టరు, పోష్టుమేన్ అన్నిటికీ వకే వ్యక్తివుండేవాడు. కొందరికి అతను వుత్తరం ఇవ్వడమే కాక చదివి వినిపించేవాడు. వ్రాయడం రానివారికి అప్పుడప్పుడు వుత్తరాలు వ్రాసి పెట్టేవాడు కూడాను. ఈనాడు విద్యార్థులు కూడా వుత్తరం వ్రాయడం చిన్న తనంగా భావించి మానేసారు కూడాను. అందరూ కాశీకి వెళ్లి కాయో, పండో వదిలివేసినట్లు కొందరు ఉత్తరాలు వ్రాయడం వదిలివేస్తారు. ఉత్తరం వ్రాయడం ఒక కళ, కొందరు కార్డు పూర్తిగా నింపక పోయినా విషయాలన్నీ క్లుప్తంగా, అర్థం అయ్యేటట్లు వ్రాస్తారు. మరి కొందరు చరిత్ర పేపరు లాగా వ్రాసిందే వ్రాసి, అసలు విషయం మరచిపోయినట్లు Inland కవరుకు ప్రక్కన మడిచే భాగంలో వ్రాస్తారు. కార్డులో సరిపోయే విషయమే తక్కువ, అందులోనే రెండు లైన్ల మధ్యలో వ్రాసే అలవాటు కొందరికి. దీనినే In between lines అని అర్థం చేసుకోవాలి. ఉత్తరం వక వ్యాసంలాగా కథలాగా చక్కని వర్ణనలతో సంభాషణలతో వ్రాసే నేర్పు చాలా కొద్దిమందికి వుంటుంది. వారి వుత్తరాలు ఎన్నిసార్లు చదివినా ఇంకా చదవాలనే వుంటుంది.

ప్రేయసీ ప్రియుల వుత్తరాలు వేరు వాటినిండా Sweet Nothings వుంటాయి. కొందరు మహాత్ముల, మనీషుల వుత్తరాలలో మాననీయుల లేఖలలో మహాజ్ఞానం వుంటుంది. నెహ్రూ ఇందిరాగాంధీకి వ్రాసిన వుత్తరాలే వక చరిత్ర. సూరి నాగమ్మగారు వ్రాసిన లేఖలలో శ్రీ రమణ మహర్షిని గురించి వారి ఆశ్రమం గురించి ఎన్నో విషయాలు తెలుస్తాయి. శ్రీ హరనాథ బాబా (శ్రీలక్ష్మణయతీంద్రుల) శ్రీ సీతారామయతీంద్రుల వారి లేఖలు జ్ఞానాన్ని వేదాంతాన్ని బోధించేవిగా సందేశాత్మకంగా వుంటాయి. ఒక అనాథ బాలిక తనను చదివించే అజ్ఞాత వ్యక్తికి వుత్తరాల ద్వారా తన స్కూలు జీవితం గురించి తెలియజేస్తుంది. ఆ లేఖలు చదివి కళ్లనీళ్లు పెట్టనివారుండరేమో. ఆ పుస్తకం రచయిత పేరు మరచిపోయాను.

అసలు వుత్తరం ఎందుకు వ్రాయాలి? మనం ఎవరికైనా ఏదైనా సమాచారం తెలియచేయడానికి వ్రాస్తాము. లేదా ఎవరి నుంచయినా ఏదైనా విషయం తెలుసుకోవాలనయినా వివరాలు అడుగుతూ వ్రాస్తాం. సన్నిహితులవుతే క్షేమ సమాచారాలు తెలుపుతూ వారినుండి కోరుతూ వ్రాస్తాము. ఎవరితోనూ ఏపనీ లేనివాళ్లు, ఎవరినుంచి ఏమీ ఆపేక్షించని వాళ్లు, ఎవరి క్షేమం తెలుసుకోవాలనే ఆకాంక్ష లేనివాళ్లు, తమను గురించి  ఇతరులకు తెలియచేయడం ఇష్టం లేనివాళ్లకు ఉత్తరాలు వ్రాసే అవసరం వుండదు. వారు వేదాంతులైనా, నిస్సంగులైనా, పిచ్చివాళ్లయినా అయ్యుండాలి. ఆ మాట వాళ్ళతో అంటే మొదటి విశేషణానికి సంతోషిస్తారు. కాని రెండవ విశేషణానికి మనను తరిమేస్తారు. తస్మాత్ జాగ్రత్త. వ్యాపార సంబంధ పెండ్లి సంబంధాల వుత్తరాలు వేరుగా వుంటాయి. పత్రానికి ఋణపత్రానికి తేడా "ణ" మాత్రమే. (వెనుకటి) ముక్కాణి కార్డు, ఎన్నో విషయాలను ఎంతో దూరం నుంచి వచ్చి తెలియజేస్తుంది. రుణ పత్రం ఇంట్లో వుండే ఎన్నో తమాషాలు చేస్తుంది.

అయిదు ఆరు సంవత్సరాల క్రితం నేను ఒకసారి అమెరికా వచ్చి కొంత కాలం వుండివెళ్లాను. అప్పుడు మా బంధు మిత్రులందరికీ రెండు మూడు ఉత్తరాలు వ్రాశాను. జీవితంలో మూడు వంతులు అక్కడే వుండటం మూలాన అక్కడి విశేషాల కోసం ఆతృతగా ఎవరైనా వ్రాస్తారేమోనని ఎదురు చూసేదాన్ని. ఇప్పుడూ అలాగే అనిపిస్తుంది కాని అంత ఉత్సుకత తగ్గింది. ఆరు నెలలైనా ఎవరూ సమాధానం వ్రాయలేదు. ఇండియా తిరిగి వెళ్లాక "ఎవరూ వుత్తరం రాయలేదు" అని అడిగితే "నీకేం అక్కడ ఏ పనీ లేక 60 సెంట్లతో వక కవరు రాసి పడేస్తావు. మేము సమాధానం వ్రాయాలంటే 10, 12 రూపాయలవుతుంది. మాకు వక పూట కూర ఖర్చు. ఆ విధంగా కొందరు వుత్తరాలకు డబ్బు లెఖ్ఖ చూస్తారు. పెండ్లి కెదిగిన ఆడపిల్లల తండ్రులు వ్రాసే వుత్తరాలే ఎక్కువ వుంటాయేమో. ఉద్యోగం కోసం అప్లికేషన్లు పెట్టే గ్రాడ్యుయేట్ మాదిరి. Apply Apply No Reply లాగా ఈ నిరుద్యోగులకు, ఆడపిల్లల తండ్రులకు, వుత్తరం అందినట్లయినా జవాబు రాయరు. పెండ్లి కుదరకముందే, వుత్తరం చూడగానే ఆడపిల్ల తండ్రి లోకువవుతాడు.

ఇదివరలో వుద్యోగాల అన్వేషణలో వుత్తర, దక్షిణాల విలువ చాలా వుండేది. మన అబ్బాయి ఇంటర్వ్యూకు వెళ్లే కంపెనీలో ఎవరికైనా మనకు తెలిసిన వాళ్లెవరైనా వున్నారేమోనని వేటాడి వేటాడి, వాళ్లనెలాగో బ్రతిమిలాడి సిఫారసు వుత్తరం వ్రాయించుకునేవాళ్లం. అక్కడ ఆఫీసరుకు దక్షిణ ముట్ట చెప్పకునే వాళ్ళం. ఇప్పుడు వుత్తరాలవుతే రికమెండేషనని పట్టుబడి పోతామని ఫోను చేసి చెప్తాలే నీవు వెళ్లుఅంటారు. మనం ఆమాట నమ్మాలి. ఇప్పుడు వుత్తర దక్షిణాలకు బదులు ఫోను, ఫారిను గూడ్సు వచ్చాయి. మీ అన్నయ్య ఫారినులో వున్నాడటగా నాకొక Cordless Phone తెప్పించు అంటాడు ఇంటర్వ్యూ అధికారి ఈ విధంగా వుత్తరాలే అన్ని సంబంధాలు కలిపేవి. ఎవరితోనైనా సంబంధం కలుపుకుంటేనే దుఃఖం లేకపోతే అంతా సుఖమే. ఈ విధంగా ఈ వుత్తరాయణం రామాయణ మంతటిది. సన్యాసిని మహాఋషిని కూడా ఏడ్పిస్తుంది.

"అమ్మా అయిందా Brunch అంటూ గాలి దుమారంలా వచ్చాడు మా చిన్నబ్బాయి ఆదిత్య. నా ఆలోచనా మేఘాలను కన్నీరుగా కురియనీయకుండా మేఘ సందేశాలు పంపనీయకుండా మానసిక పోష్టల్ స్ట్రైకు చేయించాడు.

# ఇరవై ఆరవ 'రాజా-లక్ష్మి' పురస్కార ప్రదానోత్సవం - 2002

ప్రతిష్ఠాత్మకమైన రాజా-లక్ష్మి పురస్కారప్రదానోత్సవం నవంబరు 19 సాయంత్రం విశాఖ కళాభారతిలో వైభవంగా జరిగింది. సద్గురు శివానందమూర్తిగారు జ్యోతి ప్రజ్వలనంచేసి అనుగ్రహభాషణం చేశారు. 'తను తన ప్రతిభ నీడన దాక్కుని ఉంటాడు మనిషి. వేదమూలమైన బహుముఖీనమైన సంప్రదాయాలనూ, వేదోపబృంహితములైన కళలనూ, తదర్థాన్ని గ్రహించడమే మన సంస్కృతి. అనేకరంగాలలో శృంగాయమానమూర్తులను సన్మానించి ప్రజల ముందుకు తీసుకుని వచ్చి ప్రజలకు ప్రజలకు స్ఫూర్తి కలిగించాలనే మహదాశయంతో శ్రీ రాజా ఈ సంస్కృతియజ్ఞం నిర్వహిస్తున్నారు. సన్మానితులందరూ అనేకరంగాలలో ప్రతిభావంతులు. భారతీయ తత్వానికి అనుగుణంగా జరుగుతున్న ఈ పురస్కార ప్రదానోత్సవం మన ఇళ్ళల్లో పిల్లల్లో ప్రేరణ కలిగిస్తూ అనేకతరములకూ ఈ పండుగ జరుగుతూనే ఉండాలని ఈశ్వరుని వేడుకుంటున్నాను' అన్నారు.

స్వర్గీయ మహాలక్ష్మిగారి షష్ఠిపూర్తి సందర్భంగా సద్గురు శివానందమూర్తిగారి ఆశీస్సులతో, 1944 లో ప్రారంభమైన లక్ష్మి-రాజా వైదికపురస్కారం బ్రహ్మశ్రీ ఈవని రామకృష్ణఘనాపాఠిగారికి బహూకరించబడింది. రూ 25,000 ల నగదు పురస్కారంతో పాటు శాలువ, సన్మానపత్రం, ఫలకం గురువుగారు బహూకరించారు. ఇందులో అమెరికాకు చెందిన డా. ఎం.డి.ఎన్. రావు నెలకొల్పిన మాన్-మాప్ పురస్కారం పదివేలు కలిసాయి.

కృష్ణయజుర్వేద క్రమాంత అధ్యయనవేత్తగా, వేదసామ్రాట్ బిరుదాలంకృతశ్రౌతిగా, శృంగేరీ పీఠాధిపతుల 'అపరంజిపతకం', 'గండపెండేరం', 'తామ్రపత్రం' ఆస్థానవిద్వాన్ వంటి సత్కారాలందుకున్న ఘనాపాఠి ఈవని రామకృష్ణగారు.

ఈ సంవత్సరం విశిష్ట సాహితీపురస్కారం సకల కళాపూర్ణులు గొల్లపూడి మారుతీరావుగారికి గురువుగారు బహూకరించారు. రూ 30,000 నగదు పారితోషికం, సన్మానఫలకం, ప్రఖ్యాపన పత్రం, శాలువ, పూలదండలతో సత్కరించారు. రచయితగా, నటునిగా, రేడియో కార్యక్రమరూపకర్తగా, నవలాకారునిగా, వివిధరంగాలలో నిష్ణాతులైన మారుతీరావు నంది అవార్డు, తెలుగువెలుగువంటి ఎన్నో అవార్డులు కైవసం చేసుకున్నారు. అమెరికా తెలుగు కళాసమితి న్యూజెర్సీ, డా. కొచ్చెర్లకోట జనని, కృష్ణల పదివేలరూపాయలు కలిసి మొత్తం ముప్పైవేల రూపాయలు ఈ విశిష్టపురస్కారం.

శ్రీ రాజా-లక్ష్మి పురస్కారం ఒక లక్షరూపాయల చెక్కుతోపాటు, శాలువ, పూలదండ, ప్రఖ్యాపన పత్రం, సన్మానఫలకం సంగీతకళానిధి నేదునూరి కృష్ణమూర్తిగారికి సద్గురు శివానందమూర్తిగారు బహూకరించారు. పద్మభూషణ్ డా. శ్రీ పాద పినాకపాణిగారి శిష్యునిగా సంగీతాభ్యాసంచేసి 1940నుండి అనేక సంగీతకళాశాలలో అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్‌గా వారు పనిచేసారు. ఆంధ్ర, నాగార్జున, వేంకటేశ్వర విశ్వవిద్యాలయాల లలితకళావిభాగాల అధిపతిగా సంగీతరంగానికి విశిష్టమైన సేవలందించారు. 'సంగీతచూడామణి', 'సంగీతకళానిధి' వంటి విశిష్టమైన బిరుదులు పొందారు. తిరుమల తిరుపతి దేవస్థానంవారి ఆస్థాన సంగీతవిద్వాంసులుగానున్న రోజులలో వారు స్వరపరచిన శతాధికమైన అన్నమయ్య కీర్తనలు బహుళ ప్రజాదరణ పొందినవి.

న్యూజెర్సీ, యు.ఎస్.ఏ తెలుగు కళాసమితి ప్రతినిధి, డా. కే.వి.రావు, డా. జ్యోతిరావుల అవార్డు వ్యవస్థాపకురాలు డా. జ్యోతిరావు, అమెరికా వచ్చి రెండువేలడాలర్ల కే.వి.రావు-జ్యోతిరావు పురస్కారం స్వీకరించమని సభాముఖంగా నేదునూరి వారికి విజ్ఞప్తి చేసారు. అమెరికా రౌండ్ ట్రిప్ టికెట్ డా. కిడాంబి రఘునాథ్, శ్రీ మతి ప్రభా రఘునాథ్‌లు సమకూర్చడం విశేషం.

సభలో విజయ నిర్మాణసంఘం అధినేత డా. ఎస్. విజయకుమార్ మాటాడుతూ వనరుల్ని వినియోగం చేయడం విషయంలో రాజాని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సౌందర్యలహరి మేనేజింగ్ ట్రస్టీ శ్రీ మతి రమాదేవి సత్యనారాయణ, ఒక ప్రేమనిధి రాజా, వేదనిధికీ, కళానిధికీ, సంగీతనిధికీ అవార్డులిచ్చారనీ వారి స్ఫూర్తితోనే తాముకూడా సౌందర్యలహరి స్థాపించామనీ అన్నారు.

అమెరికన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ స్టడీస్‌కు చెందిన డా. పప్పు వేణుగోపాలరావుగారు కీలకోపన్యాసం సభారంజకంగా ఉంది. వసిష్ఠునికి వైదిక పురస్కారం, ఒక నిశిష్టునికి సంగీత సత్కారమూ చేయడం సంతోషించదగిన విషయం అన్నారు. గొల్లపూడి ఇటీవల రాసిన సాయంకాలమైంది నవలను మాజీ ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావు 'రెండు సంప్రదాయాల మధ్యనున్న వైవిధ్యాలను బాగా చిత్రించారు' అన్నారు. గొల్లపూడి దాత, ఒకబాణీనటనకు విధాత అని అన్నారు.

నేటివరకు లభించిన 14,328 అన్నమయ్య పదాలకు అధికంగా సేవచేసినవారు ముగ్గురు. రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, వేటూరి ప్రభాకరశాస్త్రి, వేదునూరి కృష్ణమూర్తి. పినాకపాణిగారి తర్వాత సంగీతకళానిధి పుచ్చుకున్న మరో తెలుగువాడు నేదునూరి. కలికి చకోరాక్షి, నానాటి బతుకు, భావములోన, ఒకపరికొకపరి వంటి అన్నమయ్య కీర్తనలను పప్పు వేణుగోపాలరావుగారు సోదాహరణంగా వివరించారు.

ఈవని రామకృష్ణఘనాపాఠి వేదాశీస్సులతో సభను రంజింపచేసారు.

గొల్లపూడి మారుతీరావు మాటాడుతూ తాను సంపాదించిన దానిలో కొంత ఇతరులకు కూడా ఇచ్చి ఆ ఇవ్వడంలో సంతోషాన్ని అనుభవించడం రాజా 1979నుంచీ ప్రాక్టీసు చేస్తున్నారన్నారు. ఒకసారి రాజా తనతో మాటాడుతూ 'ఇంకోడికి ఇవ్వాలనుకోవడంలో ఆనందం అంతా ఇంతాకాదు మీరు ముందు ముందు అనుభవిస్తారు' అని అన్నారుట. రష్యాలో కమ్యూనిస్టు వ్యవస్థ కూలిపోవడానికి కారణం ఏమిటంటే తను సంపాదించిన దానిని ఇతరులతో షేర్ చేసుకోవడం మనిషికి సాధ్యం కాకపోవడం అని ఒక వ్యాసరచయితని గుర్తుచేసుకున్నారు. ఈ విశిష్ట పురస్కారం కార్తీకపౌర్ణమివంటి పర్వదినం నాడు అందుకోవడం తన అదృష్టంగా అభివర్ణిస్తూ, రాజాగారి వితరణ, సంస్కారం, వంశపారంపర్యం కావాలని ఆకాంక్షించారు.

అవార్డుకు స్పందనగా నేదునూరి మాటాడారు. 'ఏమొకో చిగురుటధరము' తిలంగ్ రాగంలో స్వరపరచడం వేంకటేశ్వరస్వామివారు స్ఫురింపచేసినదే అన్నారు. 'ఒకపరికొకపరి', 'భావములోన', 'చేరి యశోదకు', 'నానాటి బతుకు నాటకము', శోభారాజు పాడిన నా పాటలు, యం.యస్. సుబ్బులక్ష్మి విన్నారు. వారింట్లో సెమ్మంగుడితో కలిసి భోజనం చేస్తుండగా 'నానాటిబతుకు పాటకు మీరు చేసిన ఒక్క ట్యూన్‌కే సంగీతకళానిధి బిరుదు మీకివ్వాలి' అలాగే 'అలరు చంచలమైన ఉయ్యాల', స్వామి నాలో ప్రవేశించి పాడించేరు. ఒక వ్యక్తిని ఇంతమంది ప్రశంసించడం వెనక భగవంతుని శక్తి ఉంది. శివానందమూర్తిగారికి గురుపూజగా గత సంవత్సరం రాజా ఇచ్చిన లక్షరూపాయల పురస్కారాన్ని అయన త్యాగయ్య ట్రస్టుకు ఇచ్చారు. మరి అన్నమయ్య వెళ్ళి నాకో అని అడిగినట్టు ఈ సంవత్సరం అవార్డు నాకిచ్చారు. లక్ష్మీప్రసన్నమైనటువంటి రాజాలాంటి అవార్డు నాకివ్వడం నా అదృష్టం' అన్నారు.

కంప్యూటరు విభాగంలో నిష్ణాతుడై అతి చిన్నవయసులోనే బిల్ గేట్స్‌తో అరగంటసేపు మాటాడిన యువకుడు సుబ్రహ్మణ్యకిశోర్‌ను జ్ఞాపికతో అభినందించారు.

'జయహే జయహే జననీ, యుగ యుగ భారతావనీ' శ్రీ మతి శారదా సుబ్రహ్మణ్యంగారి మధురమైన ప్రార్థనాగీతంతో ప్రారంభమైన సభాకార్యక్రమం మాస్టర్ యుగేష్ వందన సమర్పణతో శుభాంతమైంది. డా. పేరాల, రాంభట్ల వ్యాఖ్యానంతో నడిచిన కార్యక్రమంలో రాజా కుటుంబసభ్యులు వేంకటరావు, కృష్ణారావు, శారద, డా. కాంత, సుబ్బలక్ష్మి, ఉమ, పూర్ణిమ, ధారణి, హంసిని, శ్రీదేవి, రంగయ్య, ప్రకాష్ ఎందరో పాల్గొన్నారు. .... నివేదిక... దూసి ధర్మారావు.

## సారస్వత సమూహము - ఒక నివేదిక

తెలుగు కళా సమితి వారి సారస్వత సమూహము సెప్టెంబర్ 28, 2002 న ఎడిసన్ పబ్లిక్ లైబ్రరీ భవనంలో కలిసికొన్నది. శ్రీమతి చల్లా సత్యవతి గారు తాము వ్రాసిన సంస్కృత గీతం ఒకటి "జయ జయ శారదా" పాడారు. వారి శబ్దమాధుర్యంతో సరియైనది వారి కంఠమాధుర్యం. శ్రీ కిడాంబి రఘునాథ్ తాను ఎన్నో ఏండ్ల క్రింద వ్రాసిన "అమెరికా యిల్లాలు కథ" వినిపించారు. అలాంటివి వారింకా వ్రాసారు; అవన్నీ కలిపి ఒక పుస్తకంగా ప్రచురిస్తే బాగుంటుందని సభికులు సూచించారు. వ్యంగ్య వాస్తవికలు రెండు మేళవించిన రచన వీరిది. ఆ సందర్భంలో (అంతులేని) చర్చ జరిగింది, "సంస్కృతి" అనగా నేమి యని. శ్రీమతి సుప్రభ సరస్వతి మీద పద్యాలేకాక "మల్లెపూవా కంఠమిస్తే.." అన్న గేయం చదివారు. యిది తన కల్పనకు తార్కాణంగా ఉంది. శ్రీ ధారా కిశోర్, శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి మీద ఒక జీవిత చరిత్రాత్మకమైన వ్యాసం వ్రాస్తూ, అందులో తనకు గల పరిశోధన శక్తిని సూచించారు. ఇలాంటి వ్యాసాలు వస్తూ ఉంటే పరమపదించిన మన గొప్ప వారిని కొందరైనా సాహితీ సేవకులు మఱువకుంటారు. శ్రీ కొవ్వలి గోపాలకృష్ణ "కుందుర్తి" రచన నొకటి వినిపించారు, తమ సూక్ష్మ విమర్శతో.

శ్రీ చోడవరపు ప్రసాద్ "సాహితి - సంగీతం" అన్న డా. శ్రీ పాద గోపాలకృష్ణమూర్తి వ్యాసం చదువుతూ ఆ విషయం మీద చక్కని చర్చ లేపారు. "త్యాగరాజును తెలుగు వారి వినుతించేది ఆయన సాహిత్యానికా, ఆయన సంగీతానికా" అన్న ప్రశ్నకు వివిదాభిప్రాయాలు బయల్వెడలినాయి. అసలు సాహితికి, సంగీతానికి గల మౌలిక సంబంధం, దాని తీరు, ప్రత్యేకంగా విశ్లేషించవలసియుంది - బహుశా మరిక సభలో.

శ్రీ అనంత సుధాకర్ "చాటు" అనే పద్యం అంత్యానుప్రాసగా అప్పటికప్పుడు వ్రాసి సభికులకు సంతసం కూర్చారు. అంతకు ముందు చర్చలలో "చాటువు" అన్న పదం మీద కొంత మీమాంస జరిగింది. ఆ కారణంగా అతని ఆశుశక్తి యీ తక్షణ ప్రక్రియకు ప్రోత్సహించింది.

సభ ముగిసే ముందు ఆచార్య వేమూరి వేంకట రామనాధం తాము క్రొత్త గా వ్రాసిన "పసిపాప" అన్న సీస పద్య ద్వయం చదివారు. ఇవి పూర్తిగా అచ్చ తెనుగులో వ్రాయబడినాయి. ఈ ప్రయోగంలో ఉన్న లోతుపాతులను మరొక సభలో విశదీకరించ వచ్చును. సభికులందఱకు వందనములతో ఆ సభ ముగిసింది. *

## బిరాన రావే... సఖీ !
## నేనోపగ లేనే... నా సఖీ !



తురగా ఎస్. చలం

నన్ను కరుణించవే ఓ... సఖీ
ఈ చీకటి ఏడారిలో ఒంటరి చకోరిలా
నేనిక తిరుగ లేనే సఖీ... చల్లని వెన్నెల కురిపించి, నా తృష్ణ తీర్చంగ రావే సఖీ
ఓ... నా సఖీ !

సంద్రం ఒడ్డున, మెత్తని తిన్నెల పై
చల్లగా వీచే పిల్ల తెమ్మెర, లాలనలో, ఈ సముద్ర
మంద ఘోషలో, నీ కనుసన్నెల నన్నుంచంగ ...రావే సఖీ
ఓ... నా సఖీ !

వర్ష ఋతు కారుమేఘ గుంపులో, లేక నీ నల్లని బారు
కురులో గాని, చల్లని ఛాయలో, నన్ను
దోచుకోంగ... సద్దుసేయక, రావే... సఖీ!
ఓ... నా సఖీ !

ముద్ద మందార పెదవి విరుపుల, దరహాస చంద్రికలతో
ముద్దులనిచ్చి, నిద్రపుచ్చంగ... రావే సఖీ!
ఓ... నా సఖీ !

శరదృతుల చలిలో... బిగియార కౌగిలింతతో
నీచన్ను దోయిలో, నన్ను అదుముకొని, వెచ్చదన
మీయ్యంగ... రావే సఖీ!
ఓ... నా సఖీ !

నన్ను కరుణించవే... సఖీ, నన్నలరించవే... సఖీ
నేనోపలేనే... సఖీ, ఇక ఆగలేనే... సఖీ! బిరాన రావే... సఖీ!
ఓ... నా సఖీ !



# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

*OPEN - Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# Herbal treatment for snake bite and dog bite --- a case study

**Dr. S.Vedavathy, M.Sc., Ph.D., President, Herbal Folklore Research Centre, Tirupati- 517502**

On a sunny day the Herbal Folklore Research Centre (HFRC) vehicle on its way to their medicinal farm at KVB Puram stopped at a road side village. Immediately villagers working in the fields rushed to the vehicle enquiring who got the poisonous bite. The inquisitive children went a step further and peeped into the back seat to see the victim/ patient. We couldn't understand why the people suddenly rushed to us. On enquiry we came to know that we have come to a village that is famous for curing snake bite victims. That was the starting point for developing acquaintance with the herbalists of the village. The lonely house near the sugar cane field became famous due to the treatment given to the people who come to them with poisonous bites. According to the couple who treats the victims every minute is precious and they do not waste even a single minute in coming to their rescue day and night.

**Profile of the healers :** The couple Dharapaneni Chalapathi and his wife Bharati have been experienced practitioners in treating snake bite, scorpion sting and dog bite for the past decade. The couple are popular in the region as 'Pamukatu dampatulu', based at Rajula kandriga, a small village situated 20 kms. North of Kalahasti in Chittoor dt. Andhra Pradesh.

The couple use herbal medicine in injection form to cure poisonous bites due to Viper, Cobra, krait, Dog, Scorpion and other venomous creatures. They inject herbal infusion with allopathic drug xylocine (1/2 C.C)which relieves pain. For snake bite, they inject to shoulders or buttocks, but in the case of scorpion sting it will be at the sight of the sting. Dose is given basing on the severity of bite. Patients from various mandals like Tottambedu, K.V.B. Puram, Picchatur, Kalahasti and other near by places, seek treatment from the couple. The charges are meagre and ranges from Rs. 50-100 for each case. The medicine that is prepared in bulk, is useful for 2-3 years and the shelf life according to them is about 5 years. The healers claim that so far there were no failure cases and the treatment is 100% successful. The couple is aware of the disposable syringes and use the same for injecting the herbal medicine.

Dharapaneni Purushotham uncle of this couple residing in a near by village called Rachgunneri prepares the medicine and supplies the same to the couple for their use. The medicinal plants that are present in near by hillocks such as Pudikonda, Anjurukonda and Bathinaiah konda are the main sources for the preparation of medicine.

**Treatment:** About 60 types of herbal roots and leaves are used for the preparation of medicine. The couple hesitated to disclose all the herbs but mentioned only few main plant parts that go into the preparation. Out of the 60, five plant parts are said to be important viz; ***Gymnema sylvestre*** (leaf), ***Aristolochia indica*** (root), ***Strychnos nux-vomica*** (seed), ***Cryptostegia grandiflora*** (root), ***Corollocarpus epigaeus*** (tuber) and ***Diplocyclos palmatus*** (root) etc. Preparation of medicine is similar to that of arrack. ( country liquor). For each distillation the couple spends about 5000-10,000 Rs. The average number of patients that visit the couple ranges from 10-20 per month.

The people with snake bites, when brought to the couple, they immediately give herbal injection about 2-3 C.C to the patient. To test whether the bite is poisonous or not, the couple administer '***Andrographis paniculata***' leaf powder to the patient if he is conscious and asks him / her to chew. The couple told us that the bitten snake is poisonous, the person didn't feel the bitter taste of the plant, but on the contrary patient feel it pungent and sweet. Once the patient recovers from the poisonous bite, he/she is advised to avoid meat for a fortnight. The patients who has dog bite should not eat jaggery and coconut for about a week.

Herbal folklore research centre (HFRC) personal with the consent of the couple closely followed the treatment given by them and maintained case sheets. The healers treat all kinds of poisonous bites. The HFRC personnel during their observation educated the people in the rural areas to follow first aid before rushing for treatment. The people are advised to tie a cloth tightly 10 cms above the bite and make a cut on the bitten part and bleed the wound thoroughly. After that the cut part is exposed to hot flames and should come to the treatment immediately. ( the patient should not walk and drink water until the treatment). After the treatment the patient can go home within an hour, if he feels good/regains consciousness.

The report maintained by the HFRC personal revealed 80% cure and the 20% failure is attributed to the delay in bringing the patient to treatment. The people in that area have good faith on the herbal treatment and it was reported that the cases sent by allopathic doctors were also successfully treated by the couple. The herbal vaidyas are confident about their treatment if the patient is brought in time without delay.

oOo

# LIVINGSTON PEDIATRICS



Health care needs of *infants, children and adolescents*
Your child's health needs are served quickly and appropriately

**RAMALAKSHMI YERRAMILLI, M.D., F.A.A.P**
**BOARD CERTIFIED IN PEDIATRICS (female doctor)**

**Providing specialized pediatric personal care for over 20 years**

*Affiliated with*

**ST. PETER'S UNIVERSITY HOSPITAL**
**ROBERT WOOD JOHNSON UNIVERSITY HOSPITAL**

***We Welcome New Patients***
***Evening, Daytime and Weekend hours available***

*345 Livingston Avenue*
*New Brunswick, NJ 08901*
*732-246-7171*
*www.livingstonpediatrics.com*

***Over 20 health care insurance plans accepted***
***Fully modernized office with the state of art diagnostic equipment***

*Multi lingual staff*
***(Telugu, Hindi, Gujarati, Spanish)***

# ఈ కథకి ముగింపు వుంది

కేతవరపు వెంకట రమణమూర్తి

రాత్రి ఒంటిగంట దాటుతోంది.

గుడ్డి బల్బు కాంతి, వరండాలో బెంచి మీద కూచున్న ఆమె మొహం మీద పడుతోంది. ఆమె వంక పరీక్షగా చూశాను. సన్నగా, చామన ఛాయలో ఆకర్షణీయంగా వుంది. వయసు ముప్పైలోపే వుంటాయి. కోల మొహం, పెద్ద పెద్ద కళ్ళు. నుదుటిమీద పడుతున్న జుట్టుని వెనక్కి తోసుకుంటూ నావంక చూసింది. ప్రపంచంలోని దైన్యమంతా ఆ కళ్ళల్లోనే కాపురమున్నట్టు అనిపించింది. ఆమె కూర్చున్న బెంచీ పక్కనే చీప్ సూట్‌కేసు. ఆమె సామాన్లు గావాల్సు. చెయ్యి కదిలినప్పుడు 'గలగల' మంటున్న వెలిసిపోయిన మట్టి గాజులు. తల్లో మల్లెచెండు భుజాల మీదికి వేలాడుతూ.

మామూలు కథే. రొటీన్ రైడింగ్‌లో లాడ్జిలో పట్టుబడింది. ఆమెతో వున్న విటుడు కిటికీలోంచి దూకి పారిపోయాడు. ఆమెని లాక్కొచ్చి ఇక్కడ కూర్చోబెట్టాడు హెడ్ రాందాసు. రేప్పొద్దున్న కోర్టుకి తీసుకెళ్ళేదాకా లాకప్‌లో వేయాలా? లేకపోతే ఆ బల్లమీదే కూర్చోబెట్టాలా? ఆలోచన ఎంతకీ తెగట్లేదు నాకు. ఎస్.ఐ.గా చేరి మూడునెల్లే అయింది నేను. ఆకర్షణీయంగా వున్న ఆమె వంక చూసి హెడ్ రాందాసు, కానిస్టేబుల్ సింహాచలం అప్పుడే పెదాలు తడుపుకుంటున్నారు నాలుకతో. శవాల మీద పైసలు ఏరుక్కునేటోళ్ళు. అసహ్యం వేసింది.

"ఇట్టా రా!" నా గొంతులో ధ్వనించిన అధికారానికి నాకే కోపం వచ్చింది నామీద. మెల్లగా నడిచొచ్చింది.

"కూర్చో" ఎదురుగా వున్న కుర్చీని చూపిస్తూ ఈసారి నిదానంగా అన్నాను. వెంటనే కూర్చుంది నిలబడలేనట్టు.

ఫ్లాస్క్‌లో కాఫీని ఒంచి ఆమెకిచ్చాను, నేను ఓ కప్పు తీసుకుంటూ. సందేహించకుండా తీసుకుని తాగేసింది. ఎంత ఆకలిగా వుందో మరి. ఏదో చెప్పాలన్నట్టు గొంతు సరిచేసుకుని ఆగిపోయింది. భయం వల్లో, చెప్పి ఉపయోగం వుండదనుకునో! నేను ముందుకి ఒంగి "ఏదో చెప్పాలనుకుంటున్నట్టున్నావ్– ఫర్వాలేదు చెప్పు" అన్నాను. తెల్లారడానికింకా టైముంది. కనీసం కొంతసేపయినా పనిలేనితనాన్ని మర్చిపోవచ్చు ఆమె కథ వింటూ. ఆమె గొంతు సవరించుకుని చెప్పడం మొదలుపెట్టింది.

ఆమె చెప్పిన కథ:

నేను కూడా అందరి ఆడపిల్లల్లా బతకాలనుకోవడం దురాశా? తప్పా? ఆ బాపనపిల్ల సుగుణ, రెడ్డిగారమ్మాయి చరిత, ఎందరో ఇంకెందరో భర్తల స్కూటర్ల మీద హాయిగా సాయంకాలాల పూట సినిమాలకో, షికార్లకో, పేరంటాలకో, స్నేహితులిళ్ళకో వెళ్తుంటే, నేను.. నేను మాత్రం ఈ గుమ్మం వెనకాల క్రీనీడల్లో, విటుల కోసం ఎదురుచూడాల్సి రావడం, నేను ఏ జన్మలో చేసుకున్న పాపం అయుంటుంది? నిజంగా భగవంతుడనే వాడుంటే నన్ను వ్యభిచారిగా బతకమని, రోగాలతో, రొష్టులతో కుళ్ళి పొమ్మనీ నా జాతకంలో రాస్తాడా? ఎందుకిలా జరిగింది? ఎవరి తప్పిది?

మా అమ్మ వేశ్యగా బతికింది. మా అమ్మమ్మ కూడా వేశ్యే. నన్నూ అదే వృత్తిలోకి దింపింది నేను వద్దంటున్నా. డిగ్రీ పూర్తయ్యేవరకు అల్లారు ముద్దుగా పెంచిన మా అమ్మ, నన్నెలా ఈ వృత్తిలోకి దింపగలిగిందో నాకర్థం కాలేదు. అదే ప్రశ్నని వేస్తే మా అమ్మ నవ్వి "మా కాలంలో కండపుష్టి వుండి కళగా వుంటేసరి డబ్బులు రాలేవి. కానీ సినిమాలు, టీవీ ఉధృతమైన ఈ రోజుల్లో చదువుకున్న అమ్మాయిలంటే కుర్రకారుకి మోజెక్కువ. ఇంగ్లీషు మాట్లాడే పిల్లకి రేటెక్కువ పలుకుతుంది. చప్పున డబ్బులు దండుకో. వచ్చే రోగాలు మనల్ని మింగేయక ముందే" నా తల్లైనా ఎంత నిర్దయగా సునాయాసంగా చెప్పింది?

బహుశా మా అక్కల్లాగా, నేను కూడా అయిదో, ఆరో క్లాసుల దాకానే చదువుకుంటే, ఈ ఆలోచించడం, పోల్చుకోవడం, ప్రశ్నలేయడం వుండేది కాదేమో! ఆలోచనలు బహుచెడ్డవి. యాసిడ్ పడితే శరీరం కాలిపోయినట్టు, ఆలోచించడం వల్ల మనసు కాలిపోతుంది. ఆ గాయాలకి మందుంటే, ఈ గాయాలకి మందు లేదు. అదే తేడా.

మా అమ్మకి జాతకాల పిచ్చెక్కువ. దేవుడూ, భక్తీ, మడీ, ఆచారం అన్నీ పాటిస్తుంది. నాకు ఇంత విషాదంలోను మా అమ్మని చూస్తే జాలీ, విచారం కలుగుతాయి. పరంపరగా ఈ వృత్తే చేయమని రాసేసి వుంటాడు ఆ దేవుడు మా జాతకాల్లో, అసలు దేవుడనే వాడుంటే.

నా జాతకంలో ఏడు గ్రహాలు 'ఉచ్ఛ'ట. అందుకే నాకు చదువు, తెలివి పుష్కలంగా అబ్బాయట. తరచు నా దగ్గరకు వచ్చే సిద్ధాంతిగారు చెప్పారొకసారి నాతో. కానీ శుక్రుడిలో రాహువో, శనో మారడం వల్ల నేను ఈ వృత్తే చేయాల్ట! దానిని రాసిన బ్రహ్మవల్ల కూడా కాదుట మార్చడం. నేనప్పుడు ఏడ్చాను. 'ఏదైనా గ్రహాలకి శాంతి చేయిస్తే ఈ నరకం నాకు తప్పుతుందేమో' చూడమన్నాను ఆయన్ని.

దానికాయన నవ్వి "పిచ్చిదానా చదువుకున్నావు సరే. దానికి తగ్గ ఉద్యోగం వచ్చిందే అనుకో. అక్కడ నీ గతం తెలిసినవాడు నిన్ను బతకనిస్తాడా? అయినా ఒక్క రాత్రికి అయిదు వందలు. నెలకి కనీసం పది పదిహేను వేలు సంపాదించొచ్చు. ఉద్యోగంలో ఏం డబ్బుంది! ముష్టి మూడువేలు పగలల్లా చాకిరీ చేస్తే. ఈ చీరలు, సెంట్లు, తిండి ఆ డబ్బుతో అనుభవించగలవా. అయినా అదృష్టం అంటే నీదేనే. రోజుకో కొత్త మొగాడు, ఓ కొత్త సుఖం. ఇవన్నీ పెళ్ళి చేసుకుంటే దొరుకుతాయా?"

నాకు రెట్టింపు వయసున్నాయన అలా అని నిరగబడి నవ్వుతుంటే నాకు భరించలేని దుఃఖం తన్నుకొచ్చింది. ఆడదాన్ని ఆదిశక్తన్నారు. ఆదిశక్తి కన్నీటికే విలువుంటే నా కన్నీళ్ళు ఈ లోకాన్నే ముంచేవి కదూ! ఇదా జీవితం. కాదు... ముమ్మాటికీ కానే కాదు. అప్పుడే నిర్ణయించుకున్నాను ఎట్లాగైనా ఇక్కణ్నుంచి తప్పించుకోవాలని.

బహుశా ఆ సిద్ధాంతిగారు వెళ్తూ వెళ్తూ ఈ విషయం అమ్మ చెవిన వేసినట్టున్నారు. అమ్మ పరుగెత్తుకొచ్చి "ఈ సర్టిఫికెట్లు, ఈ మెడల్సు చూసుకునే కదే నీకు ధైర్యం వచ్చింది? ఉద్యోగం చేస్తుందట ఉద్యోగం" అంటూ నా కళ్ళముందే, నన్ను తొమ్మిది నెలలు మోసి, గోరుముద్దలతో పెంచిన నా తల్లే, సాటి ఆడది, నా స్వప్నాల్ని తగలబెట్టేసింది.



**State Of The Art Technology for State Of The Art Dentistry**

Cosmetic & General Dentistry
For The Family

- ✓ **Digital X-Rays:** Faster, Safer & 90% Less Radiation
- ✓ **Digital Intraoral Imaging:** Increased Quality And Clarity
- ✓ **Computerized ShadeScan Imaging:** Precision Color-Matching of Crowns & Veneers With More Accurate And Consistent Results
- ✓ **ZOOM In-Office Teeth Whitening:** Look Your Brightest In Just 1 Visit!
- ✓ **Rotary ProSystem Endodontics:** Root Canal Therapy More Precisely & Quickly

Specializing In The Latest Cosmetic Techniques
Also Available On Premises:
Periodontics, Periodontal Surgery, Prosthetics And Implant Dentistry

**The Advanced Technology, Along With Our Impeccable Attention To Detail And Quality Of Care, Provide More Accurate And Consistent Treatment. The Result? Less Chair Time And Greater Satisfaction For Our Patients!**

**(908) 725 - 0200**

**Rajeev Upadya, D.M.D.**
Member of the American Academy of Cosmetic Dentistry

**31 North Doughty Avenue, Somerville, NJ 08876**



# Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P
(Female Doctor)
**Experienced Board Certified Pediatrician**







***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**

ఎన్ని సర్టిఫికెట్లు.. ఎన్ని మెడల్సు.. అన్నీ నిప్పుల్లో పడి కాలిపోతుంటే, నా మనసూ, జీవితమూ ఆ మంటల్లో మండిపోతున్నట్టనిపించింది. నాకో అన్నో, తమ్ముడో వుంటే ఇలా జరిగేదా అనిపించింది. దురదృష్టమో, శాపమో, మాకు మావలు, బావలు తప్ప, బ్రదర్లూ, ఫాదర్లూ వుండరు. మేమేమిటో, మా మూలాలేమిటో మాకు తెలియదు.

అయినా ధైర్యం చేసి పారిపోయాను, నేను దాచుకున్న డబ్బు, నగలతో. నా పరిస్థితి చెప్పి ఓ స్కూల్లో చేరాను టీచర్‌గా. పిల్లల మధ్య తిరుగుతూ నా గతాన్ని మర్చిపోవడానికి ప్రయత్నాలు ప్రారంభించాను. కొన్నాళ్ళు బాగానే గడిచింది. ఆ స్కూల్లోనే టీచర్‌గా పనిచేస్తున్న సురేష్‌బాబు పరిచయమయ్యాడు. చిటికెడు ఆప్యాయత కరవైన నాకు 'నేనున్నానంటూ' చెయ్యందించాడు. 'తన' అన్న ఫీలింగ్ మనిషికి ఎంత ఆత్మస్థైర్యాన్నిస్తుందో అప్పుడు తెలిసింది నాకు. రోజులన్నీ ఒక్కలాగే వుంటే అందరూ సుఖపడిపోయేవాళ్ళే గదా!

అప్పటికే సురేష్‌బాబుకి పెళ్ళైపోయిందిట. తోటి టీచర్ సువర్చల చెప్పిందో రోజు. ఆ విషయాన్ని నిలదీసి అడిగానతన్ని. అలా అడిగినందుకు ఫలితం దెబ్బలు, తిట్లు. ప్రతి మనిషిలో ఓ రాక్షసుడుంటాడని తెలుసు. కానీ ఏ రాక్షసుడిలోనూ మనిషి వుండడని సురేష్‌బాబు నిరూపించాడు. నేను స్కూలుకెళ్ళగా చూసి నా డబ్బు, నగలు అన్నీ దోచుకుని పారిపోయాడు. అప్పటికే నేను గర్భవతిని. వెళ్తూ, వెళ్తూ ఏం చెప్పాడో స్కూల్లో, నా ఉద్యోగం ఊడింది. మళ్ళీ వీధిన పడింది బతుకు.

చేతికున్న గాజులు అమ్మేసి అబార్షన్ చేయించుకున్నాను. అప్పుడు మొదలైంది ఆ జబ్బు. నెలనెలా విపరీతమైన బ్లీడింగ్. నీరసించిపోయాను. మందులు వాడి, సరైన భోజనం చేయకపోతే చచ్చిపోతావని చెప్పాడు డాక్టర్. గాజు లమ్మిన డబ్బు అప్పటికే అయిపోయింది. తినడానికే లేనప్పుడు మందులు ఎక్కడ్నించి వాడను? దిక్కుతోచని పరిస్థితి. నా పరిస్థితిని గమనించిన డాక్టర్ "ఆ మందులూ, డబ్బూ నేనిస్తా, నాతో వుండిపో" అంటూ చెయ్యి పట్టుకున్నాడు. నేను చాలా అందంగా వుంటానని నా దగ్గరకొచ్చిన ప్రతి కస్టమరూ అనేవాడు. బహుశ ఆ అందమే ఈ డాక్టర్ని పశువుని చేసుంటుంది. గత్యంతరం లేక లొంగిపోయాను. ఏ మనిషీ చెయ్యలేని, చెయ్యరాని పనులు నాచేత చేయించి, తన వికృత వాంఛలను చల్లార్చుకున్నాడు. అయినా ఆరోగ్యం కాస్త కుదుటపడింది. అక్కడ్నించి పారిపోయాను. మరో ఊరు, ఇంకో స్కూలులో ఉద్యోగం.

ఆ స్కూలులో ఉద్యోగం బాగానే వుంది. భోజనం, వసతి అక్కడే. క్రమక్రమంగా గతం మర్చిపోసాగాను. డైరీ రాయడం నేర్చుకున్నాను. జీవితంలో భరించ శక్యం కాని విషాదం మనిషిని చంపేస్తుంది. కొండొకచో కళాకారులుగా తయారుచేస్తుంది. ఆ రెండో కోవలోకి నెట్టింది నన్ను నా జీవితానుభవం. చిన్న చిన్న కవితలు రాయడం, అవి పత్రికల్లో పడడం, వాటిని చూసి మరిన్ని రాయడం నేర్చుకున్నాను. ఒంటరితనాన్ని జయించడానికి అంతకంటే మార్గం కనిపించలేదు నాకు. కవయిత్రిగా గుర్తింపు వస్తోంది నాకు.

ఓ రోజు ఇంటకొచ్చేసరికి గుండ్రటి అక్షరాలతో అడ్రసు రాసిన కవరు పడివుంది గుమ్మం ముందు. ఎంత ఆలోచించినా ఆ రాత ఎవరిదో అర్థం కాలేదు. కుతూహలంతో చించి చదివాను. ఆ కిందున్న సంతకం పేరున్న ఓ కవిది. నా కవిత్వాన్ని మెచ్చుకుంటూ, తన కవితల్ని పంపాడతను. క్రమక్రమంగా అతను ఉత్తరాలు రాయడం, నేను జవాబివ్వడం ఎక్కువైంది. అతనూ ఒంటరివాడేనట. చేస్తున్న ఉద్యోగం పెద్దదే అయినా సంతృప్తి లేక, చెప్పుకునే దిక్కు లేక అల్లాడిపోతున్నాడట. ఓరోజు అతనే డైరెక్ట్‌గా నా దగ్గరి కొచ్చేశాడు. మాటలు మింగకుండా "మీ కిష్టం అయితే పెళ్ళి చేసుకుందాం" అన్నాడు.

నా జీవితానుభవం, నేననుభవించిన కష్టాలు, నా గతం– నన్నోక్షణం ఆలోచించమని, తొందరపడవద్దని హెచ్చరించాయి. అయినా అన్నాళ్ళ మా ఉత్తరాల పరిచయం, 'వెంటనే పెళ్ళి చేసుకుందాం' అని అడిగిన అతని నిజాయితీ నన్ను పెళ్ళికి ఒప్పించాయి. నా గది నాలుగ్గో[illegible]క్లీగా ఒకటయ్యాము. అతనెళ్ళిపోయాడు మధుర స్మృతులు మిగిల్చి. ఓ సంవత్సరం పాటు అతనే నా దగ్గరకొస్తుండేవాడు. స్కూల్లో తోటి టీచర్ల ఒత్తిడి ఎక్కువైంది 'ఎప్పుడు అతనితో కాపురం పెడతా'వని. ఓ రోజడిగానతన్ని 'నేను ఇలా ఒంటరిగా వుండడం, మీరొచ్చి వెళ్ళడం చూడ్డానికి బాగుండలేదు. నన్ను పబ్లిగ్గా పెళ్ళి చేసుకుని వెంట తీసుకెళ్ళ'మని.

"పెళ్ళా–నీతోనా?" అంటూ విరగబడి నవ్వి "వేశ్యలకి పెళ్ళేమిటని" ఎద్దేవా చేశాడు. అంటే నా డైరీలన్నీ చదివాడన్నమాట. ఏం అనడానికి ఓపిక్కూడా లేదు నాకు.

చూడు, జీవితాంతం నాతో వుండు. నీ పేర్న కథలూ, కవితలూ రాసిపెడతాను. నీ పేరు ఊళ్ళన్నీ మార్మోగిపోయేలా చేస్తాను. కానీ పెళ్ళీ గిళ్ళీ అంటూ వేధించుకు తినకన్నాడు. మొహం మీద ఉమ్మేశాను. మగవాడు అంటే రాక్షసత్వానికి మరో రూపం అనిపించేలా కొట్టాడతను నన్ను. మళ్ళీ గర్భవతిని. అతనెళ్ళిపోయాక తెలిసిందది. మళ్ళీ అబార్షన్, మళ్ళీ బ్లీడింగ్ తిరగబెట్టింది శరీరాన్ని పీల్చి పిప్పిచేస్తూ. ఉద్యోగం చెయ్యలేకపోయాను. చేతిలో వున్న డబ్బు అయిపోవచ్చింది. ఆ ఊళ్ళో వుండడం ఇష్టం లేక వేరే ఊరు మారాను. గుళ్ళల్లో పనిచేస్తూ, వాళ్ళు పెట్టిన ప్రసాదాలు తింటూ కాలం నెట్టుకొచ్చాను కొన్నాళ్ళు. ఆపై నా వల్ల కాలేదు.

ఆకలికీ, దరిద్రానికీ, నా జీవితానికి కలిపి ఎవరో సంకెళ్ళేశారు. వాటిని తెంపుకుని బయటపడదామనుకుంటే నా వల్ల కాలేదు. చవ్వన నాకు అనిపించింది. మా జాతకాలు రాసింది దేవుడు కాదు, మనుషులు. దేవుడిని ప్రార్థిస్తే పలుకుతాడేమో! కానీ మనుషులు...

బుగ్గల మీదకు జారిన కన్నీటిని తుడుచుకుంటూ ఆమె కొనసాగించింది.

"ఈ బయట ప్రపంచం నేను చేసిన వృత్తికన్నా హీనంగా వుంది. వృత్తిలో వుంటే కడుపు నిండా తిండి, కట్టుకోవడానికి బట్టలు, వుంటానికి గూడు కొదవలేదు. మనసుని చంపేసుకుంటే సరి! అంతా సుఖమే. కానీ ఈ బయట ప్రపంచంలో అలా కాదే! ఏ ప్రమాదం ఏ మగవాడి రూపంలో వస్తుందో తెలీదు. అంతా మోసం, దగా. మనిషిని మనిషి పీక్కుతింటున్నాడు. మోస్ట్ శాడిస్టిక్ సొసైటీ. మళ్ళీ వృత్తిలోకి దిగడానికి అమ్మ దగ్గరికి బయల్దేరాను. బస్సు చార్జీలు లేవు. తిండి తిని ఎన్నాళ్ళైందో గుర్తులేదు. బస్టాండ్‌లో తచ్చాడుతుంటే ఓ మగాడికి నేను కావాల్సి వచ్చాను. ఓ రోజు వాడితో వుంటే కడుపునిండా తిండి పెట్టిచ్చి ఛార్జీలకి డబ్బిస్తానని లాడ్జికి తీసుకువెళ్ళాడు. తిండి తినేంతలో మీ పోలీసులు నన్ను పట్టుకున్నారు. ఆ తిండి కూడా దక్కలేదు నాకు"

చెప్పడం ఆపి, ఓపిక లేనట్టు టేబుల్ మీద తలాన్చిందామె.

ఉద్ధృతంగా తన్నుకొచ్చింది దుఃఖం నాకు. నేను వెక్కి వెక్కి ఏడుస్తున్నాను. నేను కూడా అలా ఏడవగలనని నాకప్పటిదాకా తెలియదు. కానిస్టేబుల్ సింహాచలం, హెడ్ రాందాసులు ఆశ్చర్యంగా చూస్తున్నారు నావంక. ఆ అమ్మాయి కూడా నా ఏడుపు విని ఆశ్చర్యంగా చూస్తోంది నావంక 'పోలీసుల్లోనూ మనుషులుంటారా' అన్నట్టు.

నా చిన్నతనం గుర్తొచ్చింది. మా అమ్మ చెప్పిన కథే ఇది. మా అమ్మా ఇలాగే వేశ్యగా బతికింది. పెళ్ళి చేసుకుందామని వృత్తి మానేస్తే, బయట ప్రపంచంలో బతకలేక తిరిగి వృత్తి చేపట్టింది. నన్ను కని రోగాల్తో కుళ్ళి కుళ్ళి చచ్చిపోయింది. ఎవరి దయవల్లో నేను చదూకోగలిగాను. ఉద్యోగం సంపాదించుకున్నాను కానీ 'వేశ్య కొడుకనే' ముద్ర నన్ను వదల్లేదు. ఈరోజు, మళ్ళీ మా అమ్మ చెప్పిన కథలాంటి జీవితం సజీవంగా నా ముందు కూర్చుని వుంది. ఈ కథలకి అంతం లేదా? వీళ్ళ జీవితాలిలా పరంపరగా కొనసాగాల్సిందేనా?

"నన్ను పెళ్ళి చేసుకుంటావా, నీ కిష్టమేనా?" హఠాత్తుగా అడిగాను నేను. జవాబు చెప్పకుండా బిత్తరపోయి చూస్తోంది. కానిస్టేబుళ్ళు తల తిరిగి కిందపడిపోయే స్థితిలో కొచ్చేశారు.

మళ్ళీ రెట్టించి అడిగాను. ఆ అమ్మాయి నమ్మలేనట్టు కళ్ళని మరింత పెద్దవి చేసి చూస్తోంది. ఆ కళ్ళల్లో ఆశ, సందేహం కలగాపులగంగా కనిపిస్తున్నాయి. కుర్చీలోంచి లేచి, ఆమె సూట్కేసుని ఓ చేత్తో, మరో చేత్తో ఆమె భుజం పట్టుకుని బయటకు నడిపించుకొచ్చాను. అప్పుడే తెల్లారిపోతున్నట్టుంది. ఆకాశం నలుపు విరిగి కొత్త సూర్యోదయం కోసం ఆహ్వానం పలుకుతున్నట్టుంది. పక్షులు కిలకిలమంటూ తిండికోసం బయల్దేరాయి. చల్లగాలి ఒంటికి తగిలి హాయిగా వుంది.

'రేపు నా కథంతా ఈమెకి చెప్పాలి' అనుకుంటూ ముందుకు నడిచాను. తడబాటు లేని నా అడుగులు ఇంటి వైపుకి దారితీస్తున్నాయి. నా భుజం మీద తలాన్చి నిశ్చింతగా నాతోబాటే నడుస్తోంది ఆమె!

# IMMEDIATE
# CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

**Matrimonials ....... Oct '02 – Nov'02**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1501, Pisaniello Court, South Plainfield, NJ, 07080. When responding to this address please send us the particulars of the respondent. TFAS,TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

**Procedures for advertising in Matrimonials:** For immediate family (like brothers, sisters, daughters and sons) of members of a good standing TFAS, the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding:** 1st Digit – Male/Female, 2 & 3 – Year, 4 & 5 – Month of first ad, 6 to 8 – ID, 9th – No. of times.

**F02071382:** Parents seek alliance for their daughter, 28 Yrs, 5'5", US Citizen, Bharadwajasa Gothram, working as a Manager for Price Waterhouse Coopers, from 29 – 34 yrs well educated professional south Indian Brahmins. Please write to box number.

**F02071392:** Brahmin Parents invite marital proposals for their tall (5'10") and beautiful daughter, 26 yrs. Canadian Citizen. Email: vadhuvu@rogers.com

**M02101401:** Vysya parents seeking US raised girl, preferably engineer/doctor for their US raised son, 27 yrs/5'10" fair, MS (Electrical Engg.), bright and intelligent. Email: grkm2633@yahoo.com.

**F02101411:** Reddy parents invite alliance from professionals, for their 33 yrs old daughter, issueless divorcee with a Ph.D. in science, fail & tall, compassionate, Greencard holder. Please contact at mareddi@hotmail.com.


NIRMALA AKKAPEDDI, MD

*Board Certified Internist*

**540 Route 10 West**
**Randolph, NJ 07869**
**(973) 328-6870**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*

*On Staff at*
**Morristown Memorial Hospital**


## TELUGU FINE ARTS SOCIETY

(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION : CORP. NO: 0100217288)
6, Lake Shore Drive, Parsippany, 07054, Phone : (973) 335-7671

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From__________ To__________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Maiden Last Name ________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ________

ADDRESS: ________ Number Street Apt#
________ City State/Zip code

PHONE: ________ Home (Member) ________ Office (Member)
________ E-mail ________ Office Phone (Spouse)

OCCUPATION: ________ Member ________ Spouse

I do not have any obligation to publish my name / spouse's name / children's names / children's ages / date of birth / address / phone number / e-mail / my occupation / spouse's occupation in TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: ________ DATE: ________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL $35/YEAR
(CANADIAN MEMBERS ADD US $50 FOR LIFE AND US $10 FOR ANNUAL)

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Radha Kasinadhuni, 6, David Street, Dover, NJ 07801.

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail, which normally takes about 2-3 weeks before it reaches the addressee. **US Post Office do not redirect bulk mail.** When it is returned to us, it costs $0.50 each time. **Please send us your new address every time you move promptly.**

Effective Date:
Name:
New Address: Street:
City, State, Zip:
Phone & E-Mail:
Old Address: Street:
City, State, Zip:

Mail to: TFAS, C/O Radha Kasinadhuni, 6 David Street, Dover, NJ 07801. Your cooperation is well appreciated.

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
  Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# "ఒయ్యారం"

-"సాయిలక్ష్మి"

కెరోలిన్,అమెరికా అమ్మాయి. కళ్ళనిండా నీళ్ళు. ఉబికి ఉబికి ధారగా కారుతున్నాయి. ఆమె మనస్సు భారంగా మూలిగింది. రాత్రి నుండి ఒకటే ఆలోచనలు. పార్టీలోనే కెరోలిన్ అప్‌సెట్ అయింది. ఇంటికి వచ్చాక ఇంకా ఎక్కువైంది. జయంత్ ఎంత మాటన్నాడు ! తనకు "ఒయ్యారం" లేదా?... "నీకు ఈ జన్మకు ఒయ్యారం రాదు" అన్నాడు. కెరోలిన్ ఆ ఆలోచనకు రెండు చేతులతో తన కణతలను గట్టిగా రుద్దుకొంది. "అసలు "ఒయ్యారం" అంటే ఏమిటి? తను ఎంతగా ఆ మాటకు అర్ధం తెలుసుకోవాలని ప్రయత్నించినా అర్ధం తెలియటం లేదు. అర్ధం కాకపోవటము ఒక తప్పా? తను తప్పు చేయనపుడు బాధ పడటము ఎందుకని పిస్తుంది? కాని తను ఎంతో బాధ పడుతోంది. ఈ బాధ "ఒయ్యారం " కోసమేనా ?. . . .

కానే కాదు. తన బాధకు కారణం " రెండు మనసుల సంఘర్షణ." . . కాదు ! కాదు! "రెండునాగరికతల సంఘర్షణ". రెండు నాగరికతలు నాగుల్లా బుసకొడుతున్నాయి. . . . . .ఒకటే భాష మాట్లాడటము. ఒకటే భోజనము చేస్తాము కదా! . . .ఇరువురి స్వభావాలను అర్ధం చేసికొన్నప్పుడు ఇంక ఏమి కావాలి *వివాహానికి?. . . అనిపించింది కాని వివాహము అయినదగ్గర్నుండి రెండు నాగరికతలు రెండు నాగుల్లా వచ్చి ముందు నిలుస్తున్నాయి. "ఒయ్యారం"గా పెనవేసుకొని నిలదీస్తున్నాయి. బెదిరిస్తున్నాయి. " అనుకొని పెదవి విరిచింది కెరోలిన్. "భాష లోని ఎక్స్‌ప్రెషన్ , భోజనం కూడా పడగ విప్పిన పాముల్లా మధ్య మధ్యలో బుసకొడతాయి. ఆ "ఒయ్యారం " కూడా ఒళ్ళు గగుర్పాటు కలిగిస్తుంది. తనకు ఒళ్ళు తిప్పినట్లనిపిస్తుంది."ఆఆలోచకుకెరోలిన్‌కు ఒళ్ళుతూలినట్లనిపించింది. నెమ్మదిగా నడచి కాబినెట్ తెరచి విస్కీ , సోడా సీసాలు తెచ్చి టేబుల్ మీద పెట్టింది. ఒక పెగ్ పోసుకొంది.*

కెరోలిన్ , జయంత్ ఏరికోరి పెళ్ళి చేసుకొన్నారు. రెండు సంవత్సరాల క్రితము ఇద్దరూ ఒకే రెస్టారెంట్ లో పనిచేస్తుండేవారు. వాళ్ళిద్దరి పరిచయం ప్రేమగా మారింది. జయంత్ కెరోలిన్‌ని చూసినప్పుడు " ఈ అమెరికా అమ్మాయి అచ్చం ఇండియన్ అమ్మాయిలా ఉంది. పెద్దకళ్ళు, ఆ కళ్ళలో కరుణ, జాలి , ఆ చిరునవ్వులో ఎంతటి ఆకరణ! " అని అనుకొన్నాడు జయంత్. కెరోలిన్ జయంత్‌ను చూసినప్పుడు ఇండియన్ అబ్బాయిల్లో ఉండే నెమ్మదితనాన్ని చూసింది. ఎక్కువ మాట్లాడకుండా తన పని తాను చూసుకునే అబ్బాయినే చూసింది. ఇప్పుడు ఆ నెమ్మదితనం వెనుక నున్న నిజాన్ని చూస్తోంది. అలా అని జయంత్ చెడ్డవాడేం కాదు.జయంత్ ఇండియాలో డెహరాడూన్ లో డూన్ స్కూల్లో చదువుతూ ,శెలవుల్లో తల్లిదండ్రుల మధ్య, తాత అమ్మమ్మల దగ్గర పెరిగాడు. హైదరాబాదులొ పెరగటము వలన ఇటు హిందూ సాంప్రదాయము అటు ముస్లిమ్ సాంప్రదాయము తెలిసింది. గ్రాడ్యుయేషన్ పిట్స్‌బర్గ్ లో చేశాడు. ఇప్పుడు ఇద్దరూ మంచి ఉద్యోగాలలోఉన్నారు వేరే వేరే ఆఫీసుల్లో.

అక్కడే రెస్టారెంట్ లో వారి పేయం. ఒకే రోజు చేరినా రెండు మూడు రోజులు వాళ్ళు మాట్లాడుకోలేదు. తరువాత జయంత్ కెరోలిన్ దగ్గరకు వచ్చి " నువ్వు నిజంగా ఇండియన్ అమ్మాయిలా ఉన్నావు" అని కొంచెం బెరుకుగా అన్నాడు. "ఇండియన్ లా ఎలా గుంటాను? " అని పకపకా నవ్వింది. "నీ కళ్ళు పెద్దవి. అందులో కరుణ,జాలి ఉన్నాయి. " అని అన్నాడు జయంత్. "అలాంటి కళ్ళు ఆమెరికన్‌గా నాకున్నాయిగా అన్నది. . . . . "అలాటి కళ్ళున్న వాళ్ళు ప్రపంచములో చాలా మంది ఉన్నారురా , అమాయకుడా !" ..అన్నట్లు అనిపించింది జయంత్‌కు. సర్వ్ చెయ్యాలన్న మిషతో గబగబా అక్కడ్నించి వెళ్ళిపోయాడు. కాని అతని కళ్ళు ఆమె కళ్ళని వెంటాడము మానలేదు దివారాత్రాలు. కెరోలిన్ కూడా జయంత్ కూడా తనని మెచ్చుకున్నప్పుడు ఎందుకలా అన్నానా అని బాధపడింది. ఆ మరునాడు జయంత్‌ను చూస్తునే "సారీ , నిన్న అలా అన్నందుకు. ఎక్కడో నా పూర్వీకులకు ఇండియా సంబంధం ఉండేది. కానీ మాది పోర్చుగీసు. మేము ఎప్పడో ఇక్కడకు వచ్చేశాము. " అప్పుడు జయంత్ ," ఎవరేతే ఏం మనం. ఇక్కడ ఒకే భాష ఇంగ్లీషు మాట్లాడుతున్నాము. ఒకే భోజనము అమెరికన్ ఫుడ్ తింటున్నాము " అన్నాడు నవ్వుతూ. అప్పట్నించి వాళ్ళు ఒకళ్ళ గురించి ఒకళ్ళు తెలుసుకొన్నారు. ఒకసారి కెరోలిన్ ని జయంత్ సల్మా వాళ్ళి ంటికి తీసుకొని వెళ్ళాడు. సల్మా చక్కగా చీర కట్టుకొని, నగలు పెట్టుకొని వారిద్దరిని ఆహ్వానించింది. ఆమె భర్త ఆగాఖాన్ కూడా చాలా బాగా ఆదరించేడు. జయంత్ మైకంలో ఊగిపోతున్న కెరోలిన్‌కు వారిద్దరూ బాగా నచ్చారు. ఆ భోజనం కూడా నచ్చింది. వైన్ మాత్రం చాలా తీసుకొంది ముద్దముద్దకి. ముస్లిమ్ అయినప్పటికి సల్మా హిందూ దేశంలో పెరిగిందేమో అంతా హిందూపద్ధతే పాటిస్తుంది. ఆ తరువాత సంభాషణ అంతా ఉర్దూలో జరిగింది. కొన్ని గజల్స్ పాడారు. కొంత శాయిరీల గురించి మాట్లాడారు. అప్పుడప్పుడు ఆగా, జయంత్ కెరోలిన్‌కు ఇంగ్లీషులో ట్రాన్స్ లేట్ చేసి చెపుతున్నారు.. . . అప్పుడవన్నీ అర్థమైనట్టుగానే అనిపించింది. కానీ కెరోలిన్ కు ఇప్పుడనిపిస్తోంది . . .ఎంత ట్రాన్స్‌లేట్ చేసినా ఆ భాష లోని మాధుర్యం ఆమెకు అందదని. ఆ రోజే మొదటి సారి "ఒయ్యారం" గురించి కెరోలిన్ విన్నది. "సల్మాఎంత ఒయ్యారం ఒలకబోస్తుందో, కెరో" అని జయంత్ అన్నపుడు. "ఒయ్యారం అంటే ?. . . . అని అడిగింది. "ఒయ్యారం అంటే గ్రేస్, ఎలిగెన్స్ . . . . ..నో, నో ,. . . ఇట్ ఈస్

"ఒయ్యారం అంటే గ్రేస్, ఎలిగెన్స్ . . . . .నో, నో . . . . ఇట్ ఈజ్ . . . . .ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియక . . . సల్మా. . . అన్నాడు జయంత్.

కొంతకాలం తరువాత జయంత్ ,కెరోలిన్ పెళ్ళి చేసుకోవాలను కొన్నారు. చాలా రోజులు భాష, భోజనము గురించి మాట్లాడు కొన్నారు. ఏ పెళ్ళి అయినా ఒక రెస్పాన్సిబిలిటి తో కూడినది. ఒకళ్ళనొకళ్ళు కేర్ తీసుకొంటూ సాగే సహజీవనం. దానికి ఏ కల్చరూ అడ్డురాదనుకొని పెళ్ళి చేసుకొన్నారు. ఆలోచిస్తే ఈ రెండు సంవత్సరాలలో మనస్సు నొచ్చుకొన్న క్షణాలే ఎక్కువ ఉన్నాయని ఇప్పుడనిపిస్తోంది ఆమెకి. "దీనికి సొల్యూషన్ డైవర్స్‌కాదుకదా !" అని కెరోలిన్ అనుకొంది. కాని కన్నీళ్ళు ఉబికిఉబికి కారుతున్నాయి. గట్టిగా ఏడవాలనిపిస్తోంది. జయంత్‌ను వదిలి పెట్టాలంటే ఆమెకు గుండెలు పిండివేస్తున్నాయి.

కానీ ఈ మాట "ఒయ్యారం" ఆమె శరీరాన్ని నలిపేస్తోంది. మనస్సుని నులిపెట్టేస్తోంది. "తనకు ఆమాటకు అర్థం తెలుసుకోవాలసిన అవసరం లేదు. ఉన్నా దానికి సరియైన ఇంగ్లీషు పదము లేదు. అయినా జయంత్ పలికిన తీరే తన శరీరం పులకరిస్తుంది. సల్మాను మెచ్చుకొన్నప్పుడు, "సల్మా" యే "ఒయ్యారం" అని అన్నప్పుడు తను నిజంగా మురిసిపోయింది. సల్మా చామన ఛాయలో ఉంటుంది. కాని అందగత్తె కాదుట. కాని "ఒయ్యారం" ఉందిట. ఆ చీర కట్టులో , ఆ నడకలో, ఇంకా ఆమె ప్రతి మూవ్‌మెంట్ లో ఉందిట. . . . ఇవన్ని జయంత్ "ఒయ్యారం" అర్థం చెబుతూంటే తనకేమి అనిపించలేదు. కాని ఏ ఇండియన్ పార్టీకి వెళ్ళినా ఎవరో ఒకరికి "ఒయ్యారం" ఉందని చెపుతాడు. వాళ్ళని తరచి చూస్తుంటే తను అనుకొన్న సల్మా "ఒయ్యారం" అంతా వేరేవేరెగా ఉంటుంది. కాని ఆ"ఒయ్యారం" ఒంకరటింకరగా తనని వెక్కిరిస్తూంటుంది." అనుకొని కళ్ళనీళ్ళు తుడుచుకొంది కెరోలిన్. ఆమె మనస్సు గతం గురించి ఆలోచిస్తూనే ఉన్నది.

"మొట్టమొదటిసారిగా తను చీరె కట్టుకొంది. లేత ఆకుపచ్చ పట్టుచీరెకు పసుపుపచ్చని పెద్ద అంచు. పసుపు జాకెట్టు వేసుకొని జయంత్ ఎదురుగా నిలబడింది. కూర్చుని నవ్వుతూ ఫోనులో మాట్లాడుతున్న అతను తక్కున నిలబడాడ్డు.తన అందానికి అచ్చెరువొందాడని అనుకొంది. కాని తన శరీరపు తీరుకు చీరె నప్పదని. కొంచెం మాన్లిగా ఉందని.(నిజం చెప్పాలసివస్తే ఆరోజె జయంత్‌కు తెలిసింది. కెరోలిన్ మొహము, కళ్ళు చూసి ప్రేమించేడే కాని ఆ శరీరపు తీరును,పట్టించుకోలేదు. సన్నగనే ఉన్నా ఒక రకమైన మాన్లినెస్ ఆమె శరీరంలో ఉంది. అందుకని చీరె నప్పదు. "ఒయ్యారం" మెచ్చే జయంత్ కెరోలిన్ చీరె కట్టుకొంటే నచ్చదు.) ఒకసారి తను ఆఫీసు నుండి లేటుగా రావటం మూలాన విడివిడిగా ఇండియన్ పార్టీ కి వెళ్ళారు. ఆ రోజు చాలా చక్కగా తయారవ్వాలని వైట్ శారీ విత్ రెడ్ బోర్డరు, రెడ్ బ్లౌజ వేసుకొని అమెరికన్ ముత్యాల సెట్ పెట్టుకొని వెళ్ళింది. ఆ పార్టీలో ఉన్న ఆడవాళ్ళంతా "నీకు చీర బాగుంది." అంటే నిజం అనుకొంది. పై " నువ్వు ఇండియన్‌లా ఉన్నావని" అనటము చూసి తను నిజ అనుకొంది. కాని కొద్దిసేపటిలోనే తెలుసుకొంది తను ఇండియ పార్టీలో ఇమడలేదని. అందరూ తలో మాట చెప్పి వాళ్ళ ఫ్రెండ్స్ వాళ్ళ భాషలో తెలుగు మాట్లాడుకొనేవారు. తను పూర్తిగా పార్టీ విన్నది ఒకటే ఒక మాట. "నీకు చీరె బాగుంది. ఇండియన్ ఉన్నావని. "అంతకంటే తన గురించి తెలుసుకొన్నవాళ్ళు లే మిసెస్ . పంకాజమ్ శాస్త్రిరి (పంకజమ్ శాస్త్రి కి వచ్చి తిప్పలు)కాసేపు మాట్లాడినా ఆవిడ భర్త శాస్త్రిరి గురిం మాట్లాడింది. అప్పుడప్పుడు జయంత్ గురించి అడిగింది. అందుక తనకి ఇండియన్ పార్టీ నచ్చదు. జయంత్ మాత్రం తనని వదిలే కబుర్లే, కబుర్లే. ఆ రోజ ఆ పార్టీలో తనతో మాట్లాడలేదు. త ఎంతో ఒంటరిగా ఫీల్ అయింది. పార్టీలో అన్నిగంటలుంది. ఎం టైము వేస్తో. చివరికి తామిద్దరూ చెరో కార్లో ఇంటికి వచ్చారు. త అయిదు నిముషాలు ముందే వచ్చింది. ఆతను తలుపు తీసిన తీ తెలిసింది. కోపంగా ఉన్నాడని. తను చీర మార్చుకోకుండా అత కోసము ఎదురుచూస్తూ బెడ్ మీద కూర్చుంది. తనని చీరెలో మెచ్చుకుంటాడని. సరాసరి తన ముందు నుంచే బాత్‌రూమ్‌లో దూరి తలుపు వేసుకొన్నాడు. తను ఇంకా ఆత్రంగా జయం కోసము ఎదురు చూస్తోంది. తను షవర్ నుండి బయటికి వస్తూ "ఇంకా అలాగే కూర్చున్నావు. డ్రెస్ వేసుకోవాలా ? వద్దా ? షవ తీసుకొంటే" చీరె విప్పాలే ! ఎలా? జయంత్ ఎప్పుడు చూస్తాడ చీరెలో."అని ఆలోచిస్తూ కూర్చుంది. ఇంతలో జయం బాత్‌రూమ్ నుండి బయటికి వస్తూ," ఇంకా అలాగే కూర్చున్నా ! డ్రెస్ మార్చుకోలేదేం?" అని అన్నాడు సౌమ్యంగా. తను గభుక్కున లేచి "ఈ శారీ బాగుందా?" అన్నది. అతను ఒక్క క్షణ కళ్ళు ముకుళించుకొని చూసి , "నీకు శారి నప్పదు. ఇంకెప్పుడ పార్టీలకు కట్టకు!" అని అన్నాడు. తన కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. మళ్ళీ ఏమనుకొన్నాడో "నువ్వు చీరె లేకపోతే బాగుంటావు." అని అన్నాడు జయంత్. కానీ తను ఆరెండో సెంటెన్స్ ను సరిగా తీసుకోలేదు. మాట్లాడకుండా బాత్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది. "తన శరీరానికి చీరె నప్పదా? పార్టీలో పూలయిందా? అందరూ ఎగతాళిగా మెచ్చుకొన్నారా ? ఆ తరువాత నవ్వుకొన్నారా! బ్లడీ హ్యూమన్ నేచర్ ! హిపాక్రసీ ! అప్పట్నించి పార్టీ అంటే అసలు ఇష్టం లేదు. తరువాత జయంత్ బెడ్‌రూమ్‌లో ,"నువ్వు ఈ డ్రెస్ లోనే (నో డ్రెస్) లోనే బాగుంటావు" అంటూ తనని దగ్గరికి తీసుకొన్నాడు. ఇప్పుడనిపిస్తోంది అతనికి కావాలనుకొన్నప్పుడు ఎంత నయగారంతో మాట్లాడతాడో" అని ఆలోచిస్తూ "చీట్" అనుకొన్నది కెరోలిన్ కోపంగా. నెమ్మదిగా టేబుల్ మీద నుంచి విస్కి గ్లాసు చేతిలోకి తీసుకొంది. అయినా ఆమె ఆలోచనలు ఆగలేదు. "కాని నిజంగా జయంత్ లో "చీటింగ్ " లేదు. చాలా ప్రేమగా ఉంటాడు. కాని భాష? తను ఇంగ్లీషులో ఏదైనా

పెద్దమాటలు చెపితే నచ్చదు. జయంత్‌కు వచ్చు. కాని తను మాట్లాడితే అతనికి నచ్చదు. జయంత్ మాత్రం వాళ్ళ తల్లిదండ్రులు వచ్చినపుడు ఎన్నో సేయింగ్స్ చెప్పుకొని పగలపడి నవ్వుకొనేవారు. కొన్ని ట్రాన్స్‌లేట్ చేసి చెప్పేవారు. కొన్ని అడిగితే "నీ కర్థం కావులే " అని తీసిపారేశావారు. "ఆఠాగారూ" (అత్తగారూ) అని పిలిస్తే "ఆ మాటని ఖూని చెయ్యక. "మామ్" అని పిలవమని చెప్పారు. "మామ్మహగారు " అని జయంత్ డాడ్ ని పిలుస్తుంది. ప్రతి అక్షరానికి గాలి వదుల్తుంది బయటకి అంటాడు జయంత్. ఏం చేస్తుంది తను? పైగా అన్ని స్పోర్టివ్‌గా తీసుకోవాలి అంటాడు. మొట్టమొదటిసారిగా జయంత్ పేరెంట్స్ వచ్చినపుడు రూమ్ బుక్ చేసింది మోటెల్ లో. వాళ్ళని సామానుతో సహా డైరెక్ట్ గా ఇంటికి తీసుకొని వచ్చాడు. తనకి ఆఫీసులో పనిఉండటము వలన ఎయిర్‌పోర్ట్ కు వెళ్ళలేదు. తను ఇంటికి రాగానే వాళ్ళ నాలుగు పెద్ద సూట్‌కేసులు, రెండు కారీఆన్‌లు, రెండు పెద్దహాండుబాగ్‌లు లివింగ్ రూమ్‌నిండా పరిచేసున్నాయి. "ఇదేమిటి? ఇక్కడకు తీసుకొనివచ్చావు. మోటల్‌లో రూమ్ బుక్ చేశానని చెప్పాకదా ? అని తను అడిగింది జయంత్‌ను. జయంత్‌కు ఎంతకోపం వచ్చిందంటే కొట్టినట్లుగా "కాఫీ పట్టుకొనిరా" అని అన్నాడు. అంత కోపం తను ఎప్పుడు ఎరగదు. తనకి అత్తమామల ముందు అవమానం. ఆ రోజే జయంత్‌కు ఎదురు తిరిగేదే కానీ తనఫ్రెండు "లిండా" అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. "ఇండియన్ మెన్, తమ ఆధిక్యం చూపించుకోవటానికి భార్యను ఇతరుల ముందు అవమానపరుస్తారుట. చాల పనులు కూడా చెపుతారుట. " అతనికి కోపం వచ్చినపుడు ఎన్నోసార్లు అత్తమామలముందు, గెస్టులముందు అలా మాట్లాడతాడు. తను తరువాత అడిగితే జయంత్ "టేకిట్ ఈజీ" అనేసి ఆ విషయానికి ఇమ్పార్టెన్స్ ఇవ్వడు. వాళ్ళ ఇండియన్ కల్చరును అర్థం చేసుకోవటానికి చాలా తల నొప్పొస్తోంది. తన పేరెంట్స్ ఉన్న రెండురోజులు మోటెల్‌లోనే ఉన్నారు. మరి "ఈ ఒన్ బెడ్ రూమ్ అపార్ట్‌మెంట్ లో ఎలాగుంటాము?" అంటే పరవాలేదు. అడ్జెస్ట్ చేసుకొంటాము అన్నారు అత్తమామలు. బెడ్‌రూమ్‌లో వారిని పడుకోమంటే వినకుండా సోఫాల మధ్యలో ఇరుక్కొని పడుకొనేవారు. తనకి చాలా ఇబ్బంది అనిపించేది. కానీ తనే అర్థం చేసుకొంది ఇండియాలో జాయింట్ ఫామిలీ చాలా కామన్ అని. తను కూడా నేర్చుకుంది అడ్జెస్ట్ అవటము. ఆఠాగారు (అత్తగారు) మంచి ఆవిడ. "నువ్వు ఆఫీసుకు వెళ్ళాక వంటచేస్తాను. నువ్వు వంటవాసనలు, ఘాటులు భరించలేవు." అని అన్నపుడు తను ఎంతో సంతోషించింది. కానీ కొన్నాళ్ళకి తన నెబర్ " సమ్‌టైమ్స్ ఉయ్ ఆర్ గెట్టింగ్ స్టింకింగ్ స్మెల్ ఇన్ అవర్ బిల్డింగ్ " అని ఇన్‌డైరెక్ట్‌గా తమ వంటల గురించి అన్నప్పుడు మాత్రం ఆలోచించింది "ఒక దేశం వంటలు ఇంకో దేశానికి నచ్చవు కదా అని. పైగా తనకే ఇంగువ, ఇడ్లీ, సెనగపప్పు లాంటివి నచ్చవు. వెంటనే జయంత్‌ని బలవంతపెట్టి వేరే ఇండిపెండెన్ట్ హౌస్ కొనిపించింది. అంత పేమెంట్ తనే భరిస్తుంది. ఆత్తమామలు ఇద్దరూ ఎడమచేత్తో ఏపనీ చెయ్యరు. తను ఎడమచేత్తో ఏదైనా నోట్లో పెట్టుకొంటే అతి ఖంగారు పడిపోయేవారు. తనకి మొదట్లో అర్థమయ్యేది కాదు. ఇంకా పైగా భోజనము చేస్తూంటే " ఆ కత్తులూ, ఖటార్లు ఎందుకమ్మా? చక్కగా చేత్తో తినమ్మా" అనగానే తను నవ్వుతూ ఫోర్క్ క్రింద పెట్టి , ప్లేట్ లో వేడి అన్నంలో చేయి పెట్టింది. . . .ఫ్. . అని కెవ్వు మనగానే జయంత్ తన చేతిని లాగి చేతివేళ్ళన్ని అతని నోటిలో పెట్టుకొని చప్పరించేడు. ఎంతహాయిగా ఉందో . . . అనిపించింది. . .తరువాత అతను కొంచెం కోపంగా " ఎందుకమ్మా! కత్తులూ, ఖటార్లు అంటావు. తన ఇష్టం వచ్చినట్లు తిననీ" అన్నాడు. ఆవిడ వచ్చీ రాని భాషలో "సారీ" చెప్పారు. . .తను నవ్వుతూ ఫోర్కు తీసుకొని అన్నం తిన్నది. తరువాత ఆవిడ "ఏమనుకోవద్దమ్మా! మీ కత్తులూ, ఖటార్లు. . . మీట్, ఫిష్ తినటానికి పనికి వస్తాయి కానీ మా భోజనము చేత్తో తింటేనే బాగుంటుంది . మా పచ్చడి కూడా ఎ ాకేదానికంటే అన్నం లో కలుపుకొని, నెయ్యి లేక బట్టర్ వేసుకొని తిను .ఎంత బాగుంటుందో" అని అన్నారు. ఇదంతా మామగారి ట్రాన్స్‌లేషన్. "అమ్మో! స్పైసీ ! తన అంటే, పోనీ ఈ బీన్స్‌కూర. . . అన్నంలో కలిపి పెట్టారు. చాలా బాగుందని అనిపించింది. .. తనకి చేత్తో తినటము అలవాటైంది. అప్పుడప్పుడు రైస్ తింటూంటే అంతా క్రింద ఫ్లోరు మీద పడిపోయేది. అవన్ని ఎత్తటానికి ఎంత చిరాకుగా ఉంటుందో. కానీ ఇల్లంతా వంటవాసన. నూనె మరకల కిచెన్ క్లీన్ చెయ్యటానికి వీకెండ్ సరిపోయెది కాదు. అసలు తను పెళ్ళి కాకమునుపు వంట చెయ్యనే లేదు. అన్ని బయటే తినేది. "ఎప్పుడైనా ఇంట్లో చేస్తే ఇన్‌స్టెంట్ ఫుడ్ మైక్రొవేవ్ లో వేడిచేసుకొని తినేది. జయంత్‌ని పెళ్ళి చేసుకొన్నాకనే కదా వంట. పైగా ఈవెనింగ్స్ అతనే వంట చేస్తాడు. పైగా తెలుగు కుకింగ్. . "ఆంధ్రా" కుకింగ్. . .("ధ్ర" పలికిచావదు.) వందసార్లు జయంత్ నేర్పించాడు. . . .తను ఎంత అడ్జెస్ట్ చేసుకొంటోందో. . . .ఇదంతా అతని మీద ప్రేమేనా!. . . ఏమిటో! జయంత్‌ను తలచుకొంటే "చిన్నపిల్లాడు" అని అనిపిస్తాడు. అన్నిటికి తన మీద డిపెన్డెంటు. అదెక్కడుంది? ఇదెక్కడుంది? అది ఇవ్వు ! ఇది ఇవ్వు ! అని లాలనగా అడుగుతాడు. "ఏ పని చెయ్యాలి ?ఎలాచెయ్యాలి ? ఏ పని చేస్తే బాగుంటుంది" అని అడుగేవాడు. తనకి మొదట్లో జయంత్ చాలా ఇమ్మెచ్యూర్ అని అనిపించేవాడు కానీ తను తెలుసుకొన్నదేమిటంటే "తన"ని అతనిలో ఒక భాగంగ చూసేవాడు. అందుకని అన్ని డిస్కస్ చేసేవాడు. డెసిషన్స్ మాత్రం తనే తీసుకొనేవాడు. అతనిని అప్పుడప్పుడు టీస్ చేస్తుంది. . . "మీ ఇండియన్స్ అంతా ఎక్స్‌ట్రీమ్స్. కొం తమంది భార్యలను చులకనగా చూస్తారు. కొంతమంది మరీ నెత్తిమీద పెట్టుకొంటారు " అని. . . "మీ అమెరికన్స్" అయినా అంతే. అయినా బేసిక్ హ్యూమన్ నేచర్ ఒకటే. . .అది ఏ దేశంలో ఉన్నా మారదు. కానీ సామాజిక పరిస్థితుల వలన కొన్ని పద్ధతులు విభిన్న దేశాలలో వేరే వేరే

ఉంటాయి, స్వభావాలు వేరేగా ఉన్నాయి అని అనిపిస్తాయి. కానీ బేసిక్ హ్యూమన్ నేచర్ ఒకటే. ఇండియాలో "నమస్తే"అని అవతలివ్యక్తిని పలుకరిస్తే, మీరు కరచాలనం చేస్తారు. చైనీసు, జపనీసు వంగి వంగి సలాములు చేస్తే ఇంకో దేశం వారు అవతలివ్యక్తిని కౌగలించుకొంటారు. కానీ ఏపద్ధతి పాటించినా అవతలి వ్యక్తిని గౌరవించటమే. డబ్బు సంపాదించి సేవ చేసేవాడు ఏ దేశంలో ఉన్నా అదేపని చేస్తాడు. అలాగే ఖర్చుపెట్టేవాడు. దానధర్మాలు చేసేవాడు కూడా అంతే. అలాగే ఆడవారిని, భార్యలను గౌరవంగా చూసేవారు ఉన్నారు. చూడని వారు ఉన్నారు. అది మనిషి స్వభావాన్ని బట్టి ఉంటుంది". . . .అని చక్కగా ఎక్స్‌ప్లెయిన్ చేశాడు. ప్రతి విషయము ఒక పాఠంలా అనిపిస్తుంది అతనితో ఉంటే. కానీ ఇప్పుడు ఈ లాన్‌గ్వేజ్, ఈ ఫుడ్ ఎంత బాధిస్తున్నాయో. రోజు లంచ్ బయట. సాయంత్రం కూడా అతనికి తెలీకుండా తిని వస్తుంది. తనని అతనితో పాటు భోజనం చెయ్యమని ఎంత బలవంతం చేస్తాడో. . . తను తిననంటే ఒక్కోసారి అతనికి కోపం వస్తుంది.. . .. కోపం వచ్చిందంటే అతని భాషలో ఏదేదో మాట్లాడేస్తాడు. తనకి ఒకటీ అర్థం కాదు. కానీ అవి అబ్యూస్డ్ వర్డ్స్ అని అనిపిస్తాయి. . . .కోపమే కాదు అతి ప్రేమ వచ్చినపుడు కూడా అతని భాషలో మాట్లాడతాడు.. . .వాటికి అర్థం ఏమిటని గోముగా అడిగినప్పుడు . . ..వాటికి అర్థం చెప్పటము చాలా కష్టము అని ఇంగ్లీషులో ప్రేమగా మాట్లాడతాడు. . . తరువాత జయంత్ ఒకసారి చెప్పాడు "ఇంగ్లీషులో ప్రేమగా మాట్లాడితే ఆర్టిఫిషియల్ గా ఉంటుందని" అన్నాడు. తను అలవాటు పడిపోయింది అతని భాషకు. ఒకసారి అతను అన్నమాటను తను అనుకరిస్తే "తప్పు. అలా మాట్లాడకూడదు. ఆడవాళ్ళు అసలు మాట్లాడకూడదు" అన్నాడు. "ఆడవాళ్ళు" అన్నదానికి తనకు కోపం వచ్చింది. డిస్క్రిమినేట్ చేస్తున్నాడని. తను అతనితో మాట్లాడకుండా బిగుసుకొని కూర్చుంది. తరువాత అతను ఆడదానిలాగా ఇంట్లో బిహేవ్ చెయ్యడం మొదలుపెట్టాడు. ఆడవాళ్ళలాగా నాజూకు గొంతుతో మాట్లాడడము, నడకకూడా . . . .అలవోకగా కూర్చోవటము, తిప్పుకొని నడవడము. అవన్ని తను చూసి చూడనట్లు చూసి ఎన్‌జాయ్ చేసింది. తరువాత ఉండబట్టలేక "ఎందుకు. అలా ఆడవాళ్ళలాగా బిహేవ్ చేస్తావు. చాలా అసహ్యంగా ఉంది. తెలుసా. . . ." అని.. .. సడెన్ గా ఏదో అనిపించి గట్టిగా నవ్వటము మొదలెట్టింది. . . .అతనూ నవ్వసాగాడు. ప్రాక్టికల్‌గా ఆడవాళ్ళు ఆడవాళ్ళుగ, మగవాళ్ళు, మగవాళ్ళుగ ఉంటేనే బాగుంటుందని.. . . .ప్చ్! కానీ ఈ "ఒయ్యారం" మాత్రం తనని ఎంతగా వంచింప చేస్తుందేమో! . . .ఎంతసేపు ఈ అడ్జెస్టమెంట్. . . తను ఎంత ఇండిపెండెంటుగా పెరిగిందో. తన డెసిషన్స్ తనవే. ఎవరితోను సంప్రదించేది కాదు. కాని పెళ్ళి అయ్యాక జయంత్ తో కూడా డిస్కస్ చేసేది కాదు. కానీ అతను చాలా అలిగేవాడు. తను ఏమైనా డెసిషన్స్ తీసుకొంటే అతనికి చాలా కోపం వచ్చేది. అన్ని చెప్పి చెయ్యాలసిందే. అసలు తను స్కూల్లో ఉన్నప్పుడు ఏ ఫ్రెండు తో కూడా డిస్కస్ చేసేది కాదు. డేటింగ్ అప్పుడు కూడా. ఏవరితోను ఎక్కువ ఫ్రెండ్‌షిప్ చేసినదీ లేదు. . . అదే అమెరికన్స్‌కు నిలకడ లేదు. ఏ ఫ్రెండ్‌షిప్‌ని పాటించరు. అసలు రిలేషన్ షిప్ ఉండనే ఉండదు. తనకున్న ఇద్దరు బ్రదర్స్ ఎక్కడో దూరంగా ఉన్నారు ఈ అమెరికాలో. వాళ్ళు జయంత్‌నే కాదు తనని కూడా చూసి చాలా సంవత్సరాలైంది. వాళ్ళ గొడవలు వాళ్ళవని తను పట్టించుకోదు. . . .జయంత్‌కు మాత్రం ఎక్కడలేని ఫ్రెండ్స్, రెలటివ్స్. పెళ్ళైన కొత్తలో అయితే ఇండియా నుంచి వచ్చిన చుట్టాలే ఎక్కువ. వాళ్ళడిగే ప్రశ్నలు అవీ తెగ చికాకు పుట్టించేవి. ఒకావిడ అయితే "మీ అమెరికనులకు పెళ్ళి విలువ ఎలాగు లేదు కదా! ఎప్పుడు జయంత్‌కు డైవర్స్ ఇస్తున్నావు? " అని అడిగింది. ఆవిడ రెలటివ్స్‌లో ఒక పెళ్ళి కాని అమ్మాయి ఉందిట. జయంత్‌కు ఇవ్వాలని అలా అడిగిందిట. . . .జయంత్ ఎప్పుడూ "పోనీలే. వాళ్ళేదో సరదాకి నిన్ను చూడటానికి వస్తున్నారు. పట్టించుకొక వాళ్ళ మాటలని" అనేవాడు. వాళ్ళ బిహేవియర్ తనకు అసలు నచ్చేది కాదు. ఇంట్లోని వస్తువులని బాగున్నాయని పట్టుకొని పోవటము, తను లేనప్పుడు కప్‌బోర్డ్స్, క్లొసెట్స్ తెరచి చూడడం. ఈవెనింగ్స్ ఆఫీసు పనిఉండి బయటకు తీసుకొని వెళ్ళకపోతే చిరాకు పడటము. ఇలాటి వన్ని చూశాక తను జయంత్‌తో చెప్పేసింది, "ఇక రెలటివ్స్ దగ్గరవారు తప్పితే ఎవరూ తనింటికి రావటానికి వీల్లేదు" అని. జయంత్ కు వాళ్ళ హడావుడి ఊపిరి ఆడనివ్వలేదేమో ఏదో సాకు చెప్పి రెలటివ్స్‌ని రానియకుండా తప్పించుకొనేవాడు. తనకు అదే నచ్చదు. . . . .ఉన్న నిజం ఎప్పుడూ చెప్పడు. . . ఏమైనా గట్టిగా తను అడిగితే జయంత్ "ఎందుకు? వాళ్ళకి నిజం చెప్పి బాధించడము. " అని అంటాడు. .నిజం కూడా అందంగా చెప్పి వాళ్ళని బాధపెట్టకుండా చెయ్యమ్చుకదా. . . .దానికి జయంత్ , నువ్వు ఒక ఛీట్‌వి. మీ అమెరికన్స్ అందరూ అంతే!" అని మళ్ళీ మాట్లాడనివ్వడు. . . .ప్రతిదానికి "మీ అమెరికన్స్. మీ ఇండియన్స్". . .తను నవ్వుతూ మాములుగా ఉన్నప్పుడు ఇండియన్స్‌ను క్రిటసైజ్ చేస్తే జయంత్ కోపం వచ్చినపుడు మాత్రం అంటాడు. . .ఇలా ఇద్దర కలసి ఉండటము జరగని పనా! . . ప్రతిక్షణం బాధ పడుతూ ఉం కన్న విడిపోవడము ఉత్తమమేమో. . . ."నిజంగా త బాధపడుతోందా? " . . తలలో ఒక ప్రశ్న ఉదయించింది. . . .దాని జవాబు తనలోనే ఉంది. . .అనుకొని కళ్ళు తుడుచుకొంది. . .

జయంత్‌తో గడిపిన మధురక్షణాలెన్నోఉన్నాయి. ఒకరినొకర పెనవేసుకొని పంచుకొన్న ప్రేమలు, సంగతులు, బాధల ఓదార్పులతో ఎన్నో తీపి గురుతులున్నాయి. తనత జయంత్"నువ్వెప్పుడూ నన్ను వదిలిపెట్టకే" అని కౌగలించుకొ క్షణాలే ఎక్కువ. "నువ్వు ఎందుకు అలా డౌట్ చేస్తావు? ఎందుక అనుమానం నేను నిన్ను వదిలిపెడతానని? నా ప్రేమ మీద నీ నమ్మకము లేదా? "అని అడిగితే "నేను నువ్వు లేకపో బతకలేను,కెరో " అని చుట్టేస్తాడు. . .మరి తను ఎందుకి

ఆలోచిస్తోంది? . . "ఒయ్యారం" కోసమేనా?. . .ఎందుకో ఒక్క క్షణం జయంత్ అన్న మాటలు గుర్తుకు వచ్చాయి! .

"ప్రేమ, దయ, జాలి, కరుణ, త్యాగం, లోభం, మదం, మాత్సర్యం, మోహం, కామం, స్వార్ధం. . .మొదలగు గుణాలన్ని మనిషిలో నిండి ఉంటాయి. వాటి ప్రలోభమే అతని ప్రవర్తన. అందుకే ఏ మనిషి మంచివాడు కాదు. చెడ్డవాడు కాదు. దేశకాలసామాజిక పరిస్థితులు, సంఘటనలు అతని గుణాలని ప్రకోపిస్తాయి. స్వభావరిత్యా అతను వాటికి అనుగుణంగా ప్రవర్తిస్తాడు. నువ్వే ఆలోచించు. నీకు కావలసినవి దొరకనప్పుడు, నువ్వు అనుకున్నట్లు జరగనప్పుడు నీకు కోపం వస్తుంది. ఆ పరిస్థితిని గురించి నువ్వు విచక్షణా జ్ఞానముతో ఆలోచిస్తే . . .దాని వెనుక ఉన్న గుణం నీకు తప్పకుండా స్ఫురిస్తుంది. . . ." జయంత్ అన్న ఈ మాటలు . . .. "అవును! నిజమే ! తనకు అందిన జయంత్ ప్రేమ జారిపోతుందేమో నన్న భయము. ఆ ప్రేమ తనది అన్న స్వార్ధపూరితమైన ఆలోచనే. అవతలవారిని మెచ్చుకుంటూంటే కలిగిన ఆందోళన భరించలేకపోయింది. అది "అసూయ" అవుతుందేమో ! . . .అంటే అన్ని తనే అనుకుంటోంది. ఈ రెండు గుణాలు ఎందుకు తనకి?. . . ఇంకా " చిన్న చిన్న విషయాలను మనసుకు పట్టించుకొని జీవితాలను క్షణం లో మార్చెయ్యాలనుకోవటము అంటే విడాకులు తీసుకోవటము ఎంత పెద్ద తప్పో !" అని భయంగా గుండెలమీద చెయ్యి వేసుకొని ఆలోచిస్తున్న కెరోలిన్ ఉలిక్కిపడింది టెలిఫోనురింగ్‌తో.

కెరోలిన్ టెలిఫోను రిసీవర్ చెవి దగ్గర పెట్టుకొని నీరసంగా "హలో" అన్నది. "కెరో! ఇవ్వాళ ఆఫీసులో పనేం లేదు. రెడీగా ఉండు. మనిద్దరం స్టేట్ పార్క్‌కు డ్రైవ్‌కు వెడదాము". ."నిజంగా" . .అని కెరోలిన్ అంటుండగానే జయంత్ టెలిఫోను కట్ చేశాడు. ఏమిటో? మనస్సు ఎంత ఆనందంగా ఉందో. జయంత్ మాటలే మధురం. . అతనికి ఇష్టమైన డ్రెస్ వేసుకొని, జయంత్‌ను చూడగనే, "ఒయ్యారం" గా ఉన్నానా?" అని అడిగింది కెరోలిన్. ఓసీ! పిచ్చీ! ఇంకా ఆలోచిస్తూన్నావా "ఒయ్యారం" గురించి. అందుకనేనా రాత్రంతా నిద్రపట్టలేదు." అని పొదువుకొంటూ ఇంకా ఇలా అన్నాడు జయంత్.

"చందమామ, వెన్నెల, జలపాతం, సెలయేరు, నీలాకాశం, ఉదయసంధ్య, తొలివెలుగున వినిపించే సంగీతము, గుడిగంటలు.. ..ప్రకృతి. . .ఇవన్నిటిని మెచ్చుకొన్నమాత్రాన మనింటికి తెచ్చుకుంటామా? ". . .మూతి సున్నాలచుట్టి "ఒయ్యారం" అనే కెరోలిన్ పెదవులని తన పెదవులతో మూసేశాడు జయంత్. ముద్దుగ ఒంపులు తిరిగింది "ఒయ్యారం".

* * * * * * * *

# ఊహాలోకం

అందాల జాబిలితో ఆటలే ఆడనా...
బంగారు భానునితో పాటలే పాడనా...
చిరుగాలి చెలునితో చేయినే కలుపనా...
గిరిరాజు శృంగమున నాట్యమే సలుపనా...
గలగలల యేరుతో గళమునే కలుపనా...
కిలకిలల నగవుతో పదములే వేయనా...
పరుగెత్తు లేడిలా ఉరుకులే తీయనా...
పురి విప్పు నెమలిలా సొగసులే చూపనా...
పైకెగురు పక్షిలా రెక్కలే సాచనా..
వడివడిగ వాయువుతో వినువీధి చేరనా...
గగనాన మేఘాల దోబూచు లాడనా...
చుక్కలతొ మక్కువగ కథలెన్నొ చెప్పనా.....
హరివిల్లునై పైన.. రంగులతొ మెరియునా...
చిరుజల్లునై యెన్నొ.. విరులనే కురియునా....
సాగరుని అలలపై ఊయలల నూగనా...
ఊహలను తేలుతూ హాయిగా నుండనా..........

సుప్రభ

**It's White Winter**

It's white winter, it's white winter
Silently the flakes fall and splinter
It's white winter, it's white winter
The snow hangs from the cedars in the center.

It's white here, it's white there
The footprints create pathways white and bare
It's white here, it's white there
The tracks guide travelers from somewhere.

It's white allover, it's white allover
The snow spreads creating a soft rollover
It's white allover, it's white allover
The naked green wears white allover.

It's white wonder, it's white wonder
The snow caps the blue hills yonder
It's white wonder, it's white wonder
The poet cannot but immortalize its splendor.

It's white delight, it's white delight
The white persists both day and night
It's white delight, it's white delight
The white winter is more than just white.

- ***Bulusu Lakshman,***
***Princeton, NJ***

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call

**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491

Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

---

# Millennium Info Tech

TEL: (609)-750 7120 FAX: (609)-750 1114 http://www.mitiweb.com

**55 Princeton Hightstown Road, suite 201,Princeton Junction NJ-08550**

**(Easily accessible from Princeton Junction Train Station and Bus station.)**

## GET THE SKILLS NOW FOR A BETTER CAREER TOMORROW

**JOBS JOBS JOBS JOBS JOBS JOBS JOBS**

**Attend the Open house on this Saturday from 10AM to 12 PM.**

**We offer training in:**

Linux/UNIX/SOLARIS Admin.
Microsoft Technologies including .NET.
Oracle DBA.
Data Warehousing.
PeopleSoft.
Networking and other
HOT technologies.

**Classes are forming now and are closing fast. Call us immediately at (609)-750 7120.**

**We are accepting resumes for following positions:**

People Soft CRM developers.
Oracle DBAs.
Cisco Network Engineers.
SIEBEL Developers.
Data warehousing and ETL Developers.
VB/ASP/.NET Web developers with Microsoft Certification.

**Send your resumes to Jobs@mitiweb.com**

**With our excellent Fortune 500 company client resources, we provide placement assistance to qualified candidates. We pay top-notch salaries, and we also provide H1-B sponsorship & Green Card processing assistance.**



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

AMERICAN EXPRESS®

**Financial Advisors**

*With Best Compliments From:*

**Sekhar Vemparala**

Senior Financial Advisor, CFP, ChFC, CLU, MBA

**Vemparala and Associates**

A Platinum Financial Services Advisory Branch

**1256 Route 202/206 Bridgewater, NJ 08807**

**Telephone: 800 437 8526**

**sekhar.c.vemparala@aexp.com**

*A Fee Based Financial Advisory Practice*

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

Member ASTA American Society of Travel Agents

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**

U.S. Tours & Travels, 3-6-462/9, Street No. 5, 2nd Floor
**Himayatnagar, Hyderabad - 500 029, India**
**P: (040) 658-9002, F: 9112, email: ustt1@** hotmail.com
**Shashidhar Sirkonda, Managing Director**

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative